సూర్య
చిత్తూరు | తిరుపతి
మంగళవారం | 13 ఫిబ్రవరి 2024 | పేజీలు 8

# ఆరోగ్యం బాగా లేదు



**నా బిడ్డను కాపాడండి స్వామి**
**ఎన్ని ఆసుపత్రులకు వెళ్లినా జబ్బు నయం కాలేదు**
**స్పందనలో కలెక్టర్ ఎదుట బాధితురాలు కన్నీటి పర్యంతం**

(తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్)

నా బిడ్డకు ఆరోగ్యం బాగా లేదు..కొన్నేళ్లుగా హైపర్ యాక్ట్, ఫిట్స్, నరాల బలహీనత తో బాధపడుతోంది..ఎన్ని ఆసుపత్రులకు వెళ్లినా జబ్బు నయం కాలేదు..నాకు తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్టలు కరువు..నా కుమార్తె లిఖిత నడవడానికి చాలా కష్టంగా ఉందని..ఆమెకు ప్రాణ భిక్ష పెట్టి ఆదుకోవాలని రేణిగుంట లో కాపురమున్న మారిగ్రెట్ మేరీ తిరుపతి కలెక్టర్ లక్ష్మీ షా ఎదుట కన్నీరు మున్నీరుగా విలపించింది...దీనిపై చలించిన కలెక్టర్ వెంటనే డి ఎం హెచ్ ఓ శ్రీహరిని పిలిచి ఆమెకు అవసరమైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. తాను చర్చ్ లో పనిచేస్తున్నానని, నెలకు వారు ఇచ్చే రూ 3000 తో కుటుంబాన్ని నెట్టుకొస్తున్నామని ఆవేదన

2లో..

## రాయలసీమకు రాళ్లు కాదు.. రాజధాని కావాలి!

వివరాలు 3లో

## ద్రావిడ యూనివర్సిటీ ఉద్యోగుల ఆకలి కేకలు

వివరాలు 3లో

## అసత్యాలు పలకొద్దు మీరు భ్రమలో ఉన్నారు

వివరాలు 5లో



### నారాయణ..
# స్వామి కార్యం నెరవేర్చేనా..?

**డిప్యూటీ సి ఎం కు ఇంటి పోరు ఇంతింత కాదయా?... గెలుపు సుసాధ్యమేనా?**
**బరిలో దిగుతున్న మేనల్లుడు రమేష్**

**(తిరుపతి, మేజర్ న్యూస్ బ్యూరో)**

అధికార పార్టీలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ఎస్సీ రిజర్వుడ్ స్థానాలలో అభ్యర్థుల మార్పు ప్రహసనం ఎట్టకేలకు ముగిసింది. ఎంపీలుగా సిట్టింగులకే తిరిగి అవకాశం ఇవ్వడంతో పాటు..డిప్యూటీ సీఎం నారాయణ స్వామికి తిరిగి ఆయా సొంత నియోజకవర్గం జీడినెల్లూరు కేటాయించారు వైసీపీ అధ్యక్షుడు. నారాయణస్వామిని చిత్తూరు ఎంపీ అభ్యర్థిగా ప్రకటించి.. తిరిగి ఎమ్మెల్యే స్థానానికి రప్పించడం వెనుక మతలబు ఏంటి? మరో అసమ్మతి ఎమ్మెల్యే తయారవుతారని వైసీపీ పెద్దలు భయపడ్డారా? లేకపోతే ఇంకేదైనా కారణం ఉందా ?ఎస్సీ నియోజకవర్గాలలో అభ్యర్థుల మార్పు పక్రియ వైసీపీలో పెద్ద ప్రహసనంగా మారింది.

6లో..




### విష్ణు నివాసములో రెచ్చిపోతున్న
# సెల్ ఫోన్ దొంగలు

నిద్రిస్తున్న భక్తులే లక్ష్యంగా సెల్ ఫోన్లు చోరీ
చోద్యం చూస్తున్న టీటీడీ భద్రతా సిబ్బంది, పోలీసులు

తిరుమల తర్వాత అంతటి ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా తిరుపతికి గుర్తింపు ఉంది. తిరుమలకు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనం కోసం వచ్చే భక్తులు కచ్చితంగా తిరుపతిలోని స్థానికంగా ఉంటున్న వివిధ ఆలయాలను దర్శించుకోవడం జరుగుతుంది. ప్రస్తుతం ఇలాంటి వారిని లక్ష్యంగా చేసుకుని దొంగలు రెచ్చిపోతున్నారు. తిరుపతికి ఎవరైనా భక్తులు, యాత్రికులు వస్తే చాలు వారిని ఏ విధంగా దోచుకోవాలో తిరుపతిలోని దొంగలకు బాగా అలవాటైపోయింది. తాజాగా తిరుపతికి వచ్చే భక్తులు యాత్రికులే లక్ష్యంగా సెల్ ఫోన్ దొంగలు రెచ్చిపోతున్నారు. (తిరుపతి ,మేజర్ న్యూస్ ప్రతినిధి)



2లో..



## తిరుపతి నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన మలిక గర్గ్

**శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యం**
**ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటా**
**జిల్లా ఎస్పీ మలిక గర్గ్**

(తిరుపతి, మేజర్ న్యూస్ బ్యూరో)

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీలలో భాగంగా తిరుపతి జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి ప్రకాశం జిల్లా ఎస్పీగా బదిలీ కావడంతో ఆస్థానంలో ప్రకాశం జిల్లా ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న మలిక గార్గ్ తిరుపతి జిల్లా ఎస్పీగా సోమవారం బాధ్యతలు స్వీకరించారు.

మిగతా 6 లో

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన



వివరాలు 2లో

### నవరత్నాలతో పాటు
# సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి



కల్లూరు, మేజర్‌న్యూస్

- పేదరికమే ప్రామాణికంగా సంక్షేమ పథకాల లబ్ధి
- రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ శాస్త్ర సాంకేతిక, భూగర్భ గనులు శాఖ మంత్రి
- మహిళాభివృద్ధికి అనేక సంస్కరణలు తీసుకువచ్చిన ముఖ్యమంత్రి : జెడ్ పి ఛైర్మన్
- వైయస్ఆర్ ఆసరా నగదును మహిళలు పెట్టుబడి సహాయం క్రింద వాడుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలి : జిల్లా కలెక్టర్

వివరాలు 2 లో

### పేరడం ప్రభుత్వ భూములలో
# విచ్చలవిడిగా చెట్ల నరికివేత

**చోద్యం చూస్తున్న సత్యవేడు రెవెన్యూ అధికారులు**



తిరుపతి జిల్లా సత్యవేడు మండలంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలు జోరందుకుంటున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.కేవలం భూముల ఆక్రమణ కాక అందులోని పచ్చని చెట్లను సైతం నరికివేసి అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకోవడం సర్వ సాధారణంగా మారిపోయింది.

2లో..

## నవరత్నాలతో మరిన్ని

# సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి

**కల్లూరు, మేజర్‌న్యూస్**

నవరత్నాలతో పాటుగా మరిన్ని సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వై. యస్. జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారని రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ శాస్త్ర సాంకేతిక, భూగర్భ గనులు శాఖ మంత్రి డా. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పుంగనూరు పుంగనూరు నియోజకవర్గంలో 4 వ విడత వై ఎస్ ఆర్ ఆసరా కార్యక్రమం లో భాగంగా సోమల,సదుం, పులిచెర్ల,రొంపిచర్ల మండలాలలో జరిగిన బహింగసభలలో రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ శాస్త్ర సాంకేతిక, భూగర్భ గనులు శాఖ మంత్రి డా. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,జెడ్ పి ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్ లతో కలసి లబ్ధిదారులకు మెగా చెక్కులను అందించారు. ఈ సందర్భంగా మంత్రి డా. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిలి మాట్లాతూ ముఖ్యమంత్రి మాట ఇచ్చిన ప్రకారం మహిళా సంఘాల రుణాలను బ్యాంకులతో సంబంధం లేకుండా సభ్యుల ఖాతాలకు తిరిగి నేరుగా జమ చేస్తున్నాంన్నారు. గతంలో మూడు విడతలలో వై. యస్. ఆర్ ఆసరా ను అమలు చేయడం జరిగిందని,ప్రస్తుతం 4వ విడత ఆర్థిక లబ్ధిని అందించడం జరుగుతున్నదన్నారు. ముఖ్యమంత్రి నవరత్నాలతో పాటుగా మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన అమలు చేస్తున్నారన్నారు. కరోనా విపత్కర పరిస్థితిలో కరోనా కట్టడికి కట్టుదిట్టమైన చర్యలు చేపడుతూ కరోనా టీకాలు, మెరుగైన వైద్యం అందించడంతో పాటు సంక్షేమ క్యాలెండర్ లో తెలిపిన విధంగా సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టో ను పవిత్రంగా భావించి ప్రతి పథకాన్ని అమలు చేసేలా చర్యలు చేపడుతున్నారన్నారు. ప్రతి 50 ఇళ్లకు ఒక వాలంటీర్ ను నియమించడం జరిగిందని, వీరి ద్వారా సచివాలయాల్లోని సేవలను ప్రజలు పొందవచ్చునని తెలిపారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సెలవు దినాలతో సంబంధం లేకుండా ప్రతి నెలా 1వ తేది ఉదయం 5 గం.లకు అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్ అందించడం జరుగుతున్నదన్నారు. 26 జిల్లాల్లో మెడికల్ కాలేజీ లను ఏర్పాటు చేయడంలో భాగంగా కొన్ని ఇప్పటికే నిర్మాణం పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. విదేశీ విద్య ద్వారా విద్యార్థులు విదేశాల్లో ఉచితంగా విద్యను అభ్యసించేలా ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తున్నదన్నారు. జెడ్పి ఛైర్మన్ జెడ్పి ఛైర్మన్ మాట్లాడుతూలి పండుగ వాతావరణంలో వై. యస్.ఆర్ ఆసరా 4వ విడత కార్యక్రమ ంనిర్వహించుకుంటున్నామన్నారు. ముఖ్యమంత్రి విద్యా విధానం లో తీసుకు వచ్చిన సంస్కరణల ద్వారా రాష్ట్రం దేశంలో ప్రథమ స్థానంలో ఉందని తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ తో అనుసంధానం చేసి ఇంటింటికీ వైద్యులు వెళ్ళి ఉచితంగా వైద్యం, మందులు పంపిణీ చేస్తున్నారన్నారు. అక్కచెల్లెమ్మల పేరు పై ఇంటి స్థలాలు ఇవ్వడంతో పాటు ఇల్లు నిర్మించడానికి కూడా ప్రభుత్వం సహాయ పడుతున్నదన్నారు. గతంలో ఇస్తున్న రూ.2,500 ల పెన్షన్ లను పెంచి రూ.3,000 లు అందిస్తున్నామన్నారు. రైతులకు చేయూత నిచ్చేలా రైతు భరోసా అమలు చేయడం జరుగుతున్నదని, ఆర్బికె లను నిర్మించడం జరిగిందన్నారు. మహిళల పేరు పై ఇంటి స్థలాలను మంజూరు చేయడం జరుగుతున్నదన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్ షణ్మోహన్ మాట్లాడుతూలి మహిళల ఆర్థికాభివృద్ధిలో భాగంగా ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 4వ విడత వై.యస్.ఆర్ ఆసరా క్రింద పొందుతున్న ఆర్థిక సహాయాన్ని పెట్టుబడి సహాయం క్రింద వినియోగించుకుని వారి కుటుంబాలను ఆర్థికంగా వృద్ధిలోకి తీసుకు రావాలని కోరారు. 4వ విడత వైయస్ఆర్ ఆసరా ద్వారా సోమల మండలంలో 908 సంఘాలలోని 7706 మంది సభ్యులకు రూ.7 కోట్లు...సదుం మండలంలో 746 సంఘాలలోని 6,531 మంది సభ్యులకు రూ.8.23 కోట్లు.. ??పులిచెర్ల మండలంలో 963 సంఘాలలోని 8,445 మంది సభ్యులకు రూ.11.76 కోట్లు.. రొంపిచెర్ల మండలంలో 583 సంఘాలలోని 5056 మంది సభ్యులకు రూ.5.60 కోట్లు, మెగా చెక్కును మంత్రి, జెడ్ పి ఛైర్మన్, జిల్లా కలెక్టర్ ల చేతుల మీదుగా లబ్దిదారులకు పంపిణీ చేశారు.

**ముఖ్యమంత్రి సహాయ నిధి కింద...**

పులిచెర్ల మండలం రెడ్డి వారి పల్లి కి చెందిన గల్లాబాబుకు రూ.2.10లక్షలు, రామిరెడ్డి గారి పల్లి కి చెందిన చంద్ర శేఖర్ రెడ్డి కి రూ.30 వేలు, ముప్పిరెడ్డి గారి పల్లి కి చెందిన నిఖిల్ కుమార్ రెడ్డి కి రూ.25వేలు, సోమల మండలంలో నంజంపేట కు చెందిన శారదకు రూ.5 లక్షలు, సోమల హరిజనవాడకు చెందిన శ్రీకాంత్ కు రూ.1.50 లక్షలు, కందూరుకు చెందిన లోకేష్ కు రూ. 55 వేలు, రొంపిచర్ల మండలంలో చెంచెంరెడ్డి గారి పల్లి కి చెందిన లక్ష్మమ్మ కు రూ. 20 వేలు, బండకింద పల్లకి చెందిన షేక్ షాహిద్ బేగం కు రూ. 45 వేలు, సయ్యద్ రబ్బానీకి రూ.50 వేలు, ముత్యాలమ్మ గుడి వీధికి చెందిన దిల్షడ్ కు రూ.26 వేలు, పెద్దమల్లెలకు చెందిన విక్రమ్ కు రూ.28వేలు, సదుం మండలం మొరవమీద పల్లి కి చెందిన పరిణయ రూ.62 వేలు, ఎగువ జాంద్రపేటకు చెందిన విక్రమ్ కు 2.50 లక్షలు, చింతమాకుల పల్లెకు చెందిన ప్రత్యూష కు రూ. 1.20 లక్షలు, కంభం వారి పల్లకి చెందిన రూపశ్రీ కి రూ.26 వేలుకు సంబంధించిన చెక్కులను మంత్రి చేతుల మీదుగా అందుకున్నారు.

వైయస్సార్ ఆసరా సంబరా లు భాగంగా వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా లబ్ధి పొంది జీవనోపాధి ని పెంపొందించుకోవడంలో స్వ యం సహాయక సంఘాల మహిళలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిలో ప్రతి మండలం నుండి ముగ్గురికి మెమెంటో లను మంత్రిగారి చేతుల మీదుగా అందజే శారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ పిడి తులసి,పి కే యం ఉడా చైర్మన్ వెంకట రెడ్డి యాదవ్, సోమల ,సదుం, పులిచెర్ల,రొంపిచర్ల ఎంపీడీఓలు, తహశీల్దా ర్లు, ఎంపిపిలు, జడ్పీటీసీలు, మండల స్థాయి అధికారులు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

మొదటిపేజీతరువాయి....

### పేరడం ప్రభుత్వ భూములలో

## విచ్చలవిడిగా చెట్లు నరికివేత



**– సత్యవేడు, మేజర్‌న్యూస్:** ఇందుకు మండల పరిధిలోని ఆంభాకం పంచాయితీ పేరడం గ్రామంలో ప్రభుత్వ భూములలో చెట్లు నరికివేత తార్కానంగా నిలుస్తుంది. సత్యవేడు వయా ఊతుకోట మార్గంలో పేరడం గ్రామానికి సమీపంలో ప్రధాన రోడ్డుకు పక్కనే కొంత ప్రభుత్వ భూములు ఉన్నాయి.గత మూడు దశాబ్దాలుగా అంబాకం కేంద్రంగా నడిచిన ఓ స్వచ్ఛంద సంస్థ ఈ స్థలంలో వికలాంగ పిల్లలకు హాస్టల్ నిర్వహించింది.అయితే స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు మృతి చెందడం వంటి తదితర కారణాల నేపథ్యంలో వికలాంగుల వసతి గృహం గత 10 ఏండ్లు క్రితమే మూతపడడంతో అక్కడ ఉన్న షెడ్లు శిథిలావస్థకు చేరుకొని నేలమట్టమయ్యా యి.అయితే ప్రస్తుతం ఈ స్థలంలో 50 వరకు పలు రకాల చెట్లు సాగులో ఉన్నాయి.అయితే ఇప్పుడు పేరడం గ్రామానికి చెందిన కొందరు దీనిపై కన్నేశారు.రాత్రికి రాత్రి పచ్చని చెట్లను నరికి వేస్తున్నారు.ఇప్పటికే దీనిపై గ్రామ సర్పంచ్ సంబంధిత రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది.అయినా కూడా రెవెన్యూ అధికారులకు చీమకుట్టినట్టు కూడా లేకపోయింది.ప్రభుత్వ భూము ల్లో యదేచ్ఛగా చెట్లు నరికి వేస్తున్న రెవిన్యూ అధికారులు చోద్యం చూడడంపై సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా సంబం ధిత తహసిల్దార్ రామాంజనేయులు దీనిపై స్పందించి ప్రభుత్వ భూముల్లో పచ్చని చెట్లను నరికి వేసి అక్రమంగా తరలిస్తున్న వారిపై చట్టపర చర్యలు తీసుకోవడంతో పాటు ఆక్రమణల నుంచి ప్రభుత్వ భూములను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

## విష్ణు నివాసములో రెచ్చిపోతున్న సెల్ ఫోన్ దొంగలు

ఆర్టీసీ బస్టాండు, రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలలో ఉన్న వసతి గృహాలతో పాటు టీటీడీకి చెందిన విష్ణు నివాసం, శ్రీనివాసం వసతి సముదాయాలు లాంటి ప్రాంతాలలో భక్తులే లక్ష్యంగా సెల్ ఫోన్ దొంగలు తమ చేతివాటాన్ని ప్రదర్శిస్తున్నారు. తాజాగా ఆదివారం విష్ణు నివాసంలో 3 సెల్ ఫోన్లు చోరీ అయ్యాయి.తిరుమలలో కోలాటం ప్రదర్శించేందుకు కాకినాడ నుండి వచ్చిన భక్త బృందం తిరుపతికి వచ్చారు. విష్ణు నివాసం వెయిటింగ్ హాల్లో నిదురిస్తు ండగా దొంగలు తమ చేతివాటం ప్రదర్శిస్తున్నారు. భక్తులు రద్దీగా ఉన్న సమయంలో గదులు దొరకక భక్తులు అక్కడే వరండా, వెయి టింగ్ హాల్ వద్ద అక్కడే కూర్చుని ఆదమరచి నిద్రిస్తుంటారు. అదే సమయంలో భక్తుల ముసుగులో సెల్ ఫోన్ లను దొంగతనాలకు పాల్పడుతున్నారు. భక్తుల రద్దీ సమయంలో ఎవరు నిజమైన భక్తులు యాత్రికులు టిటిడి అధికారులు కానీ భద్రత సిబ్బందికి గుర్తించలేకపోతున్నారు.టిటిడి సిబ్బంది పర్యవేక్షణ లోపంతో ఈ సంఘటనలు జరుగుతున్నాయని భక్తుల విమర్శిస్తున్నారు. ఈ సంఘ టనలు పునరావతం కాకుండా చూడవలసిన బాధ్యత టిటిడి అధికా రులపై ఉన్నప్పటికీ భారం అంతా పోలీసులపై మోపుతూ చేతులు దులుపుకుంటున్నారు.

**ఆంద్రాయిడ్‌ఆఫోన్‌ఆలే లక్ష్యం...** భక్తుల వద్ద దొంగతనం చేస్తున్న సెల్ ఫోన్లు అంతా ఆంద్రాయిడ్ ఫోన్ లే కావడం విశేషం. అంతా రూ.15 వేల నుంచి రూ.40వేల లోపల ఫోన్లో చోరీకి గురి కావడం తో భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అందుకు కారణం లేకపోలేదు ఇప్పుడు మొబైల్ ఫోన్లోనే ఆర్థిక లావాదేలకు సంబం ధించిన యాప్లు ఉండడం, ముఖ్యంగా విలువైన ఫోటోలు, డాక్యు మెంట్లు వంటి సమాచారాలు ఉండడం వలన బాధితులు తీవ్ర ఆవేదనకు లోనవుతున్నారు. ఫిర్యాదు చేసేందుకు పోలీస్ స్టేషన్ వెళ్లినా ఉపయోగం లేదని బాధితులు వాపోతున్నారు. ఎందుకంటే.. మీరు అజాగ్రత్తగా ఉండటం వల్లనే కదా సెల్ ఫోన్లు ఎత్తుకెళ్లారు, ఇకనైనా జాగ్రత్తగా ఉండండి అంటూ పోలీసులు తమకే ఉచిత సలహాలు ఇస్తున్నారని పలువురు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఫిర్యాదు చేసినా పోయిన సెల్ ఫోను దొరుకుతుందో లేదో అన్న అనుమానంతో మౌనంగా వెళ్ళిపోతున్నారు. మరికొందరు మా త్రం ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదులు చేస్తున్నారు. ఇప్పటికైనా టీటీ డీ అధికారులు విజిలెన్స్ సిబ్బంది, పోలీసులతో సమన్వయం చేసు కుని భక్తులకు మరింత భద్రతను కల్పించాల్సిన అవసరం ఉందని భక్తులు వాపోతున్నారు

## ఆరోగ్యం బాగా లేదు

వ్యక్తం చేశారు. కాళ్లకు చెప్పులు కొనుక్కోవడానికి డబ్బులు లేక నేను, నా చంటి బిడ్డలు కుట్టి వేసుకుంటున్నామని అన్నారు..అయితే జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నుంచి సరైన స్పందన లేదని ఆమె చెప్పారు..అలాగే రేణిగుంటకు చెందిన బాధిత మహిళలు తమ భూములు జాతీయ రహదారి కోసం తీసుకుని భూసేకరణ డబ్బులు ఇవ్వడం లో తమకు అన్యాయం చేశారని కలెక్టర్ కు పిర్యాదు చేసారు..పాడిపేటకు చెందిన అంగ వికలాంగురాలు సంగీత తనకు పింఛను, ఇల్లు ఇవ్వాలని కలెక్టర్ ఎదుట మోర పెట్టుకుంది..స్పందనలో ఎక్కువగా భూ సమస్యలు వచ్చాయి..అలాగే తిరుపతిలోని రాజీవ్ స్వగృహ, గరుదాద్రి, వెంకటాద్రి అపార్టుమెంట్లలో ఎన్నో ఏళ్లుగా డ్రైనేజ్, తాగునీటి సమస్య, దోమలతో అల్లాడుతున్న అధికారులు పట్టించు కోవడం లేదని వినతి పత్రం సమర్పించారు.. నేరు గా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, అధికారులు ప్రజల ను ంచి వచ్చిన అర్జీలు తీసుకుకుని సామరస్య పూర్వకంగా సమాధానం చెప్పి పరిస్కారానికి సంబంధిత శాఖలకు పంపారు..

### ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన

**తిరుచానూరు(కలెక్టరేట్) మేజర్ న్యూస్.** సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి అర్జీలు తిరుపతి జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీ శ స్వీకరించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో అర్జీదారుల సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు కలెక్టర్ లక్ష్మీశ. స్పందనలో వచ్చే అర్జీలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి వాటిని పరిష్కరించాలని ఆదేశించారు.కలెక్టర్ తో పాటు ఎస్ డి సి లు కోదండ రామిరెడ్డి, భాస్కర్ నాయుడు, శ్రీనివాసులు, లాండ్ ప్రొటెక్షన్ సెల్ రాంమోహన్, కేఆర్ఆర్సి ఎస్డిసి దేవేంద్ర రెడ్డి, పాల్గొన్నారు.

## హమాలీ కార్మికులకు సమస్యలను వెంటనే పరిష్కరించాలి

తిరుచానూరు(కలెక్టరేట్) మేజర్ న్యూస్ : హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని జరుగుతున్న నిరసన రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు తిరుపతి కలెక్టరేట్ వద్ద హమాలీలు ఆందోళనకు దిగారు. ఏ.ఐ.టి.యు.సి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమంలో ఏ.ఐ.టి.యు.సి ముఖ్య నాయకులు మాట్లాడుతూ. హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని చాలా కాలంగా ఏఐటియుసి పోరాటం చేస్తోందని గుర్తుచేశారు. ప్రభుత్వాల నుండి హామాలి కార్మికులకు ఎలాంటి రక్షణ లేకుండా పోతుందని అన్నారు. హామాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఉండడం ద్వారా 45 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి 6వేలు రూపాయలు పింఛను అదే విధంగా ప్రమాద బీమా సౌకర్యం కుటుంబంలో చదువుకునే పిల్లలకు, వివాహం జరిగే పిల్లలకు గర్భవతులు అయిన వారికి ప్రభుత్వం నుండి సంక్షేమ బోర్డు నుండి ఆర్థిక సహకారం అందుతుందని అన్నారు. పార్లమెంటులో ప్రైవేటు బిల్లు పెట్టి భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ను సాధించిన ఘనత ఏఐటియుసి దని తెలిపారు. అలాగే ఇప్పుడు కూడా హామాలి కార్మికులకు సంక్షేమ సాధనకై రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలకు రూపకల్పన చేస్తుందని తెలియజేశారు. అదేవిధంగా దేశంలో ఉన్నటువంటి అన్ని రాష్ట్రాల్లో కూడా ఇలాంటి సంక్షేమ చట్టం కావాలి అని పెద్ద ఎత్తున పోరాటాలకు ఏఐటియుసి పూనుకుంటుందనీ అన్నారు. అందుకోసం హమాలి కార్మికులందరూ పెద్ద ఎత్తున పోరాటాల్లోకి రావాలి అని వారు పిలుపునిచ్చారుఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ రామనాయుడు సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ . హమాలీ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ , జిల్లా అధ్యక్షులు ఎన్ డి రవి , ఏ.ఐ.టీ.యూ.సీ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి జిల్లా ఆఫీస్ బేరర్స్ శ్రీరాములు హమాలీ యూనియన్ జిల్లా కార్యదర్శి ఏ బాబు నాయకులు నాగరాజు సుబ్రహ్మణ్యం ఆర్ వి రమేష్ ఏపీ బాల మహేంద్ర అల్లాబక్ష్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

## అభీష్టద మృత్యుంజయ స్వామిని దర్శించుకున్న జడ్పి ఛైర్మన్



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** పట్టణంలో గల అభీదష్టద మృత్యుంజయ స్వామి వారిని సతీసమేతంగా దర్శించుకున్న జిల్లా పరిషత్ ఛైర్మన్ జి.శ్రీనివా సులు.ఈ సందర్భముగా స్వామి వారికి విశేష పూజలు చేశారు.ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి మంత్రోచ్చారణ చేసి అశిర్వచనం చేశారు.తీర్థ ప్రసాదాలు అందజేశారు. చిత్తూరు జిల్లా వైద్య ఆరోగ్య సలహాధా రుడు డాక్టర్.చంద్ర శేఖర్ రెడ్డి, జడ్పిటిసి నడింపల్లి దామోధర్ రాజు,ఎం.పి.పి గాజుల రామ్మూర్తి, ఎం.పి.టీ.సి. తొండా శ్రీరాములు, సర్పంచ్ భరత్ వరుణ్, బోయకొండ మాజీ ఛైర్మన్ శంకర్ నారాయణ ,యస్సి సెల్ అధ్యక్షులు వరదన గోవిందయ్య ,స్థానిక వై.సి.పి నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ కొండ మల్లేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండల ంలోని మాంబేడు పంచాయితీ డిఆర్ఎన్ క ండ్రిగ గ్రామ సమీపంలోని అరుణగిరి క్షేత్ర ము లో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత కొండ మల్లేశ్వర స్వామికి సోమవారం అభిషేక పూజలు చేశారు. స్వామి వా రిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు ద ర్శన భాగ్యం క ల్పించారు. భక్తులు స్వామి వారిని దర్శించుకుని తీర్థప్ర సాదాలు అందు కున్నారు. అన్నమయ్య కీర్తన లతో భక్తుల ను అలరింపజేశారు. భక్తులకు అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించారు. కార్యనిర్వహ కులు ఏర్పా ట్లను పర్యవేక్షించారు

## ద్విచక్ర వాహనం ఢీ మహిళ మృతి



**రొంపిచేర్ల, మేజర్‌న్యూస్:**అన్న పెళ్లి కోసం చెల్లెలు సంతోషంగా పుట్టింటికి వచ్చి నగలు కొనుగోలుకు చేయాలని పీలేరుకు ద్విచక్ర వాహనంలో భర్తతో కలిసి వెళుతుండగా వెనుక వైపు నుంచి వేగంగా వచ్చిన జీపు ఢీకొంది. ఈ ప్రమాదంలో గర్భవతి మృతి చెంది ంది. భర్తకు తీవ్ర గాయాలు అయ్యాయి. మృతురాలి భర్త గణేష్ (30) కథనం మేరకు వివరాలు ఇలా ఉ న్నాయి... రొంపిచెర్ల మండలం, బోడిపాటి వారి పల్లె, గ్రామపంచాయతీ, కే.ఎన్.కురవపల్లె చెందిన హరి ప్రియ (24) ను పీలేరు మండలం, కావలిపల్లె కు చెందిన గణేష్ కు ఇచ్చి 2022 వ సంవత్సరంలో వివాహం చేశారు. హరిప్రియ ప్రస్తుతం 7వ నెల గర్భ వతి. అన్న లోకేష్‌కు ఈ నెల 13,14 తేదీలలో అన్న మయ్య జిల్లా పీలేరు టీటీడీ కల్యాణ మండపంలో వివాహం జరగనుంది. ఈ వివాహానికి స్వగ్రామానికి రెండు రోజుల ముందే చేరుకున్నారు. అయితే పెళ్లికి బంగారు నగలు కొనుగోలు చేయాలని పీలేరు ద్విచక్ర వాహనంలో వెళుతుండగా తిరుపతి నుండి రాయ చోటికి వెళుతున్న కమాండర్ జీపు అతి వేగంగా వచ్చి రొంపిచెర్ల మండలం, పెద్దగొట్టిగల్లు శివాలయం వద్ద ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంలో వున్న గర్భవతి అక్కడికి అక్కడే మృతి చెందారు. దీంతో రొంపిచెర్ల పోలీసులు సంఘటన స్థలాన్ని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతురాలు భర్త గణేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రేపు పెళ్లి జరగనున్న పుట్టినిల్లు కే.ఎన్.కురవ పల్లె లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## డీఎస్పీ ని కలిసిన మున్సిపల్ చైర్మన్

**కుప్పం, మేజర్‌న్యూస్:**కుప్పం రెవిన్యూ డివిజన్ ఏర్పడిన తర్వాత మొట్టమొదటి డిఎస్పీగా సోమవారం బాధ్యతలు స్వీకరించిన డీఎస్పీ శ్రీధర్ ను కుప్పం మున్సిపల్ చైర్మన్..డాక్టర్ సుధీర్, రెస్కో చైర్మన్ సెంథిల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిఎస్పి శ్రీనాథ్‌ను ఘనంగా సత్కరించారు. కుప్పం మొట్టమొదటి డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనాథ్‌కు పలువురు రాజకీయ నేతలు శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాయలసీమకు రాళ్లు కాదు..రాజధాని కావాలి!

### తిరుపతిలో దొంగ ఓట్లకు సీఎం జగనే బాధ్యుడు...మాజీ కేంద్రమంత్రి డాక్టర్ చింతామోహన్



**తిరుపతి(అర్బన్) ఫిబ్రవరి 12 (మేజర్ న్యూస్)...** రాయలసీమకు రాళ్లు కాదు.."రాజధాని" కావాలని కాంగ్రెస్ సీనియర్ నేత,మాజీ కేంద్రమంత్రి డాక్టర్ చి తా మోహన్ స్పష్టం చేశారు. సోమవారం స్థానిక ప్రెస్క్లబ్లో ఏ ర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ.. తిరుపతి నగరం రాజధాని అవుతుందని పోతు లూరి వీరబ్రహ్మం గారు రాసిన కాలజ్ఞానంలో ఉంద ని ,అది తప్పక నెరవేరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. వీరబ్రహ్మేంద్రస్వామి, ఎన్జీరంగాల స్ఫూర్తితో తిరుపతి రాజధాని నగరం గా సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాయలసీమ వాసులు తమ ప్రాంత అభివృద్ధి ప్రజల ఆకాంక్ష ఫలించే విధంగా రాజధాని సాధన కోసం గొంతెత్తాలని కోరారు.మేధావులు, విద్యావంతులు, విద్యార్థులు,యువకులు తిరుపతి రాజధాని కోసం పోరాటం చేయాల్సిన తరుణం ఆసన్నమైందని అన్నారు. 1953లో రావలసిన రాజధాని తిరుపతికి రాలేదని, చాలా ఏళ్ల తర్వాత ఇప్పుడు ఆ సమయం వచ్చిందని తెలిపారు. రాయలసీమ అభివృద్ధి చెందాలంటే ఏకైక మార్గం..తిరుపతి రాజధాని కావడమేనని ఆయన తేల్చి చెప్పారు. గతంలో జరిగిన తిరుపతి పార్లమెంటు ఉప ఎన్నికల్లో దొంగ ఓట్ల అక్రమాలకు ముఖ్య మంత్రి జగన్ దే బాధ్యతని అన్నారు. తక్షణం జగన్ ప్రభుత్వాన్ని భర్త రఫ్ చేసి రాష్ట్రపతి పాలన విధించాలని, అలాగే త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలు సజావుగా నిర్వహిం చాలని ఆయన ఎన్నికల సంఘాన్ని కోరారు.దొంగ ఓట్ల అక్రమాలపై పెద్ద దొంగలను వదిలిపెట్టి చిన్నస్థాయి హె డ్ కానిస్టేబుల్ ను సస్పెండ్ చేయడం ఏమిటని ప్రశ్ని ం చారు. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించకుంటే 2024 ఎన్నికల్లో అధికార పార్టీ నేతలు దొంగ ఓట్లు, దౌర్జన్యా లతో గెలవాలని కుట్ర పన్నుతున్నారని అనుమానం వ్యక్తం చేశారు. కాకరకాయలు మాట్లాడుతూ 2024 లో ఏపీకి కాబోయే ముఖ్యమంత్రి షర్మిల అని, కాంగ్రెస్ పార్టీకి ఆ దేవుడు పంపిన దూత ఆమె అని అన్నారు. సోషల్ మీడియాలో షర్మిలపై వస్తున్న తప్పుడు వార్తలను తాము ఖండిస్తున్నామని,ఆమె వెనుక యావత్ కాంగ్రెస్ పార్టీ ఉందని స్పష్టం చేశారు.

# ద్రావిడ ఉద్యోగుల ఆకలి కేకలు

### ఆరు నెలలు జీతాలు చెల్లించాలని తాత్కాలిక ఉద్యోగుల నిరసన



**గుడుపల్లి, మేజర్‌న్యూస్:** ద్రావిడ విశ్వవిద్యాలయ తాత్కాలిక ఉద్యోగులు ఆరు నెలలు జీతాలు ఇవ్వాలంటూ సోమవారం నిరసనలు తెలిపారు. వర్సిటీ పరిపాలన భవనం ఎదుట పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తమకు వెంటనే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గత ఆరు నెలలుగా వర్సిటీలో జీతాలు ఇవ్వకున్నా వర్సిటీకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమందరం విధులు నిర్వహించామని.. అయితే వర్సిటీ అధికారులు మాత్రం మొండి వైఖరితో జీతాలు చెల్లించలేదని ఆరోపించారు. కనీసం బస్సులు ఆటోలకు చార్జీలు సైతం లేకుండా అవస్థలు పడుతూ విధులకు హాజరవుతున్నామని తమకు వెంటనే ఆరు నెలల జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గతంలో మూడు నెలల జీతాల కోసం రెండు నెలలపాటు ఉద్యమం చేపడితే జీతాలు చెల్లించారని .. తదనంతరం ఇప్పటివరకు మరల జీతాలు చెల్లించలేదని వాపోయారు. వర్సిటీని నమ్ముకుని 20 ఏళ్లకు పైగా విధులు నిర్వహిస్తున్నామని.. తమ ఆకలి కేకలను పట్టించుకునే నాధుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు జీతాలు చెల్లించుకుంటే పెద్ద ఎత్తున ఉద్యమ చేపట్టేందుకు సిద్ధమని స్పష్టం చేశారు. అనంతరం వర్సిటీ ప్రాంగణంలో ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు.

# సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : డాక్టర్ అనూష



**గుడ్‌పాల, మేజర్ న్యూస్.** గుడిపాల మండల కేంద్రంలో 197 రామాపురం గ్రామ పరిధిలో ఈరోజు ప్రతి ఇంటి వద్దకే వైద్య సేవలు డాక్టర్ అనూష ఆధ్వర్యంలో నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనూష మాట్లా డు తూ ప్రతి పేదవాడు ఆరోగ్యమే ఉండటమే జగన్ ప్రభు త్వ కర్తవ్యమని డాక్టర్ అనూష తెలిపారు. సీజన్ వ్యా ధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచిం చారు. ఆరోగ్య హెల్త్ కార్డు ద్వారా 25 లక్షలు వరకు వైద్యం ఉచితంగా చేసుకోవచ్చని జగన్మోహన్ రెడ్డి తెలిపారు. ఎవరికైనా జ్వరం, దగ్గు తలనొప్పి, విరోచ నాలు, మొదలైన సమస్యలు ఉంటే వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి పరీక్షలు నిర్వహించుకోవాలని సూచి ంచారు. నీటిని నిల్వ ఉండకుండా చూడాలని నీటిని నిల్వ ఉంచితే దోమల ద్వారా మలేరియా వ్యాధి సోకుతు ందని ఆమె ప్రజలకు సూచించారు. ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రతి ఇంటి వద్దకే వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి పేదవా డు ఆరోగ్యంగా ఉండడమే జగన్మోహన్ రెడ్డి ఆశయమని ఆమె తెలిపారు. మంచాన బారిన పడిన రోగులను తమ ఇంటి వద్దకే డాక్టర్ బృందంతో పరీక్షలు నిర్వహించి తగిన మందులను ఇవ్వడం జరుగుతుందన్నారు .కంటి సమస్యలు ఉంటే కంటి పరీక్షల ద్వారా పరీక్షించుకో వాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సుమారు 80మంది ఓపి ద్వారా పరీక్షలు నిర్వహించారు. అనం తరం మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగి ంది . డాక్టర్ అనూష సరస్వతి , దివ్య కవిత ,శశి ,అను రాధ, అశ్విన ,104 ప్రవీణ్ సిబ్బంది ,రోగులు పాల్గొన్నారు.

## ఆరోగ్య రక్షణతోనే నులిపురుగులు నివారణ




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**ఆరోగ్య సంరక్షణతోనే నులిపు రుగులు నివారణ సాధ్యమవుతుందని శ్రీపద్మావతి మహిళా విశ్వవి ద్యాలయం ఉపకులపతి డి.భారతి తెలిపారు. రాష్ట్ర ఉన్నత మండ లి, ఆరోగ్య శాఖల ఆదేశాల మేరకు శ్రీపద్మావతి మహిళా విశ్వ వి ద్యాలయం, జాతీయ సేవా పథకం బ్యూరో పాఠశాల ఆఫ్ నర్సింగ్ సంయుక్త ఆధ్వర్యంలో ఆరోగ్య కేంద్రం సహకారంతో మహిళ వర్సి టీలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథి వైస్ ఛాన్సలర్ ప్రొ ఫసర్ డి భారతి విచ్చేసి గ్రాడ్యుయేట్ విద్యార్థుల కోసం పరిశు భ్రత, ఆరోగ్య ప్రాముఖ్యత, అల్బెండజోల్ మాత్రలు, సిరప్‌లపై అవ గాహన ఏ విధంగా నిర్వహించాలో ప్రత్యేకంగా తెలియజేశారు. అనంతరం 200 మంది అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు అల్బె ండజోల్ మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎ స్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎం విద్యావతి, స్కూల్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపల్ గంగా భవాని, ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డా.అనన్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రాలను తనిఖీ చేసిన వ్యవసాయ శాఖ అధికారిణి



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మండలం కత్తిరి పల్లి, అమ్మపల్లి, సిడి కండ్రిగ, సచివాలయంలో ఉన్న రైతు భరోసా కేంద్రాలను వ్యవసాయ శాఖ అధికారిని హేమలత తనిఖీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లా డుతూ ప్రభుత్వ రైతులకు అందించే ఎరువులు అందుబాటులో ఉందని కావాల్సిన రైతులు రైతు భరోసా కేంద్రాల్లో కొనుగోలు చేసుకోవాలన్నారు. రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. రైతులు పండించిన పంటలను పరిశీలించి రైతులకు సలహా సూచ నలు ఇచ్చారు .ఈ కార్యక్రమంలో రైతులు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయంలో ఈబిసి నేస్తంకు దరఖాస్తులు స్వీకరణ

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈబిసి నేస్తంను ప్రవేశపెట్టింది.ఆర్థికంగా వెనుక బడిన ఓసి కులా ల మహిళలకు 45 సంవత్సరాలనుండి 60సంవత్సరాలలోపు వ యస్సు ఉన్న వారికి ఆర్థిక భరోసా కల్పించి,వారి జీవితాలలో వెలు గులు నింపడానికి ఈ కార్యక్రమం చేపట్టింది.ఇందుకోసము ఈ నెల15 వ తేది వరకు గ్రామ సచివాలయంలో తమ దరఖాస్తు స మర్పించుకోవాల్సి ఉంటుంది.దీనిపై సంబంధిత అధికారులు విచారణ జరిపి,అర్హత ఉన్నవారిని గుర్తించి ప్రభుత్వంకు తెలియజే స్తారు.గతంలో ఈబిసి నేస్తం లబ్ధిదారులకు కూడా ఈ నెల17వ తేదీ వరకు పునఃపరిశీలన చేపడుతున్నారు.ఈ ప్రక్రియ పూర్తయన వారికి 15000రూపాయలు అందించే పరిస్థితి ఉంది.

## ఘనంగా రామదాసు జయంతి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**శ్రీపద్మావతి మహిళా విశ్వవి ద్యాలయంలో భద్రాచల రామదాసు 391వ జయంతి సోమవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా డిపార్ట్మెంట్ ఆఫ్ మ్యూ జిక్, డాన్స్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విభాగ అధిపతి ప్రొఫెసర్ ఆర్ ఎన్ ఎస్ శైలేశ్వరి, జ్యోతి ప్రజ్వలన చేసి రామదా సు చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ యు హిమబి ందు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు భద్రాచల రామదాసు నవర త్న కీర్తనలు నృత్యం చేస్తూ ఆలపించారు.

# బలిజ భవనం దేవాలయంతో సమానం

### శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి


బలిజ సంఘం కార్యాలయం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**శ్రీకాళహస్తి పట్టణం వంగవీటి మోహన్ రంగా కాలనీలో శ్రీకృష్ణదేవరాయల బలిజ భవన్ శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మ కర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, బలిజ కుటుంబీకుల ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. శ్రీకృష్ణదేవరాయ బలిజ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, బలిజ సోదరులందరూ కలిసి సంయుక్తంగా భూమి పూజ నిర్వహించారు. ఎమ్మెల్యేకి బలిజ సంక్షేమ సంఘం నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం సాంప్రదాయ పద్ధతిలో కలశ పూజలు జరిపి భూమి పూజ ను శాస్త్ర యుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్ మాట్లాడుతూ, కాపు బలిజ సంక్షేమ అభివృద్ధికి ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అందిస్తున్న సహకారం మరువలేనిది అన్నారు. బలిజ కులస్తుల్లో నిరుపేదలు మధ్యతరగతి కుటుంబాలు ఉన్నాయని అందరికోసం కమ్యూనిటీ భవనాలు కళ్యాణ మండపం విద్యార్థుల కోసం వసతిగృహాలు నిర్మాణం చేసుకొని బలిజ కులస్తులందరూ వినియోగించుకునే విధంగా అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు వివరించారు. ఆరు నెలల లోపు భవన నిర్మాణాన్ని పూర్తిచేసి తిరిగి ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి చే ప్రారంభోత్సవం చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాపు బలిజ సంక్షేమ సంఘం మంచి కమిటీ ఏర్పాటు చేసుకొని భవన నిర్మాణం చేపట్టడం అభినందినీయమన్నారు. ఇది ఒక జాతి దేవాలయం లాంటిదని తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. తానే మరో సారి ఎమ్మెల్యేగా గెలిచి భవనాన్ని ప్రారంభించి బలిజ కుటుంబాలతో నా కుటుంబ సభ్యులను తీసుకొని వచ్చి భోజనం చేస్తానన్నారు. శ్రీకాళహస్తిలో అనేక సత్రాలు ఉండేటివి అని ఆ సత్రాలకు సంబంధించిన రికార్డులు గత పాలకుల హయాంలో మాయం అయ్యాయని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆరోపించారు. తాను గతంలో దేవుడికి పూలు సరఫరా చేసిన పూల తోట ని దేవస్థానం పరం చేయాలని చూస్తే రికార్డు లేవు అని భూములకు ఆస్తులకు రికార్డులు లేవని గత పాలకుల చిత్తశుద్ధి లేని మూలంగా దేవుడు ఆస్తులు అన్యక్రాంతమయ్యాయి అన్నారు. బలిజ సోదరులు ఒక యూనిట్ గా ఉండి భవన నిర్మాణం చేసుకొని ప్రతి ఒక్కరూ వినియోగించుకునే విధంగా ముందుకు సాగాలన్నారు. మంచి నాయకుడిని ఎన్నుకుంటేనే అందరికీ మంచి జరుగుతుందని మనకు ఎవరు మంచి చేస్తున్నారో ఆలోచించాలన్నారు. బలిజ సంక్షేమ సంఘం నాయకులు మాజీ దేవస్థానం చైర్మన్ కోలా ఆనంద్, రిటైర్డ్ జడ్జి రాధాకృష్ణ, ఉప్పు కృష్ణయ్య, పూల కృష్ణమూర్తి, స్వర్ణ మూర్తి, గాజుల సత్యం, చిలక గోపి, రామకృష్ణ, మున్నా రాయల్,బుల్లేట్ జయశ్యామ్, కోళ్ల గోవర్ధన్, చిలకా రంగయ్య, మందల బాలాజీ, అంజూరు రాజశేఖర్, తీగల భాను, పసుపులేటి కోదండం, వల్లం గోపి, పేట జనార్ధన్, చంద్రమౌళి, రాఘ వులు, అంజూరు రమణ, కంద్రిక రమణ, కంట ఉదయ్ కుమార్, చింతామణి పాండు, పగడాల రాజు, సెన్నీర్ కుప్పం శేఖర్, ఒకవేళ ప్రతాప్, సిద్దుల గారి మురళి, డివి నారాయణ, సుకుమార్, కోలా వెంకటేశ్వంరావు, ముత్యాల కృష్ణ, లీల ప్రసాద్, జలకం కిషోర్, కనపర్తి తిరుపాల్, చక్రాల మురళి, పసుపులేటి శ్రీను, పగడాల సుధాకర్,కంట వెంకటేశ్వర్లు, పత్తి మనీ, గరికిపాటి చంద్ర, బాలిశెట్టి నరసింహులు, కొట్టే సత్యనారాయణ, గంగాధర్, పాల్గొన్నారు.

## కాపులను విస్మరించడం తగదు

### ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుకు రాజ్యసభ సీటు కేటాయించాల్సిందే

### బలిజ సామాజిక వర్గ వైకాపా కార్పొరేటర్లు డిమాండ్




**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:**గత ఐదేళ్లుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా ఉన్న కాపు సామాజిక వర్గాన్ని విస్మరించడం తగదని చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బలిజ సామాజికవర్గ వైకాపా కార్పొరేటర్లు తెలిపారు. ఈ మేరకు సంబంధిత కార్పొరేటర్లు సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం లో చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ ఒకటవ డివిజన్ కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ 2019 లో ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి 151 సీట్లను అప్పగిస్తే 2024 లో కాపు సామాజిక వర్గాన్ని విస్మరించడం తగదన్నారు. 72 నియోజక వర్గాలలో 20 లక్షల మంది కాపు సామాజిక వర్గం ఉన్నారన్నారు. కానీ 47 చోట్ల ఒకే సామాజిక వర్గానికి సీటు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. చిత్తూరులో 2019లో 44 వేల మెజార్టీతో గెలుపొందిన కాపు సామాజిక వర్గాన్ని విస్మరించడం తగదన్నారు. ప్రస్తుతం చిత్తూరులో మరో సామాజిక వర్గానికి ఎమ్మెల్యే సీటును కేటాయించి, కాపు సామాజిక వర్గానికి రాజ్యసభ టికెట్ ఇస్తానని మాట ఇచ్చి జగన్మోహన్ రెడ్డి మడమ తిప్పడం పద్ధతి కాదన్నారు. కాపు సామాజిక వర్గాన్ని విస్మరిస్తే మరో కార్యాచరణకు సిద్ధమవుతామని హెచ్చరించారు. రాష్ట్రం లోని మొత్తం జనాభాలో ఒక కోటి జనాభా బలిజ సామాజిక వర్గానిదేనని, అదే విధంగా ఆంధ్రప్రదేశ్ లోని మొత్తం 175 అసెంబ్లీ స్థానాల్లో దాదాపు 70 స్థానాల్లో బలిజ సామాజిక వర్గం ఓటర్లే అధికంగా ఉన్న విషయాన్ని ముఖ్యమంత్రి గమనించాలన్నారు. రెడ్డి సామాజిక వర్గానికి చిత్తూరు అసెంబ్లీ టికెట్ కేటాయించిన సందర్భంగా రానున్న ఎన్నికల్లో రాజ్యసభ సీటును బలిజ కులానికి చెందిన ప్రస్తుత ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులుకు కేటాయిస్తామని చెప్పిన విషయాన్ని గుర్తెరగాలన్నారు. ఇకనైనా ముఖ్యమంత్రి జగన్ పాలన శ్రీనివాసులుకు రాజ్యసభ సీటు కేటాయించేలా తన నిర్ణయాన్ని ప్రకటించాలన్నారు. లేనిపక్షంలో తమ తదుపరి కార్యాచరణను ప్రకటించాల్సి వస్తుందన్నారు. ఈ సమావేశంలో చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ కో - ఆప్షన్ సభ్యులు కోలా కిరణ్, 31 డివిజన్ కార్పొరేటర్ పూర్ణచంద్రరావు, వైసిపి నాయకులు రఘు, రవి తదితరులు పాల్గొన్నారు.

## నూతన సచివాలయం ప్రారంభం



**కుప్పం, మేజర్‌న్యూస్:**మున్సిపాలిటీ పరిధిలోని 16, 17, 22 వార్డులకు సంబంధించి సోమవారం నూతన సచివాలయాన్ని ప్రారంభించారు. గతంలో ఈ వార్డులకు సంబంధించి సిబ్బంది సచివాలయం రెండు, మూడులో విధులు నిర్వహించేవారు అయితే ప్రజల సౌకర్యం టి.బి రోడ్డు లోని పాత ట్రెజరీ కార్యాలయాన్ని సచివాలయం కోసం కేటాయించారు. దీంతో సోమవారంరెస్కో చైర్మన్ సెంథిల్, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుదీర్‌లు నూతన సచివాలయాన్ని ప్రారంభించారు.

## విద్యారంగంలో వచ్చిన విప్లవాత్మక మార్పుల అమలుకు కృషి చేయాలి : ఎంఈఓ



**గంగవరం, మేజర్‌న్యూస్ :**విద్యారంగంలో వచ్చిన విప్లవాత్మక మార్పుల అమలుకు ఉపాధ్యాయులు కృషిచేయాలని గంగవరం ఎంఈఓ వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.ఏ.పి. వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ పలమనేరు డివిజన్ ఆధ్వర్యంలో ముద్రించిన 2024 - డైరీలు, కేలండర్‌లు, స్టికర్‌లను అసోసియేషన్ నాయకులతో కలిసి స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ఆవరణలో సోమవారం ఏంఈఓలు వేణుగోపాల్ రెడ్డి,శ్రీనివాసులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.... రాష్ట్ర విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను డైరీలో అద్భుతంగా ముద్రించారన్నారు.ఇదేగాక ఉద్యోగ మరియు ఉపాధ్యాయులకు సంభందించిన సర్వీసు విషయాలు ముద్రించడం వలన ఆ వర్గాలకు ఎంతగానో ఉపయోగకరమన్నారు. జిల్లా వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ఎన్.సోమచంద్రారెడ్డి మాట్లాడుతూ.... ఉద్యోగ ఉపాద్యాయులు తమకు రావలసిన బకాయిలు,పి.ఆర్.సీ.అమలు గురించి ప్రభుత్వంతో పోరాటం చేయడం తప్పులేదు గానీ, బకాయిలు ఇస్తున్న వాటిని కూడా ఇవ్వలేదని దుష్ప్రచారం చేయడం,జి. ఓ.లకు వక్రభాష్యం చెప్పడం తగదన్నారు.డి.ఎస్సీ - 2024 ప్రకటించి వెంటనే ఉద్యోగాలు ఇవ్వడానికి షెడ్యూల్ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో చిత్తూరు జిల్లా వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షురాలు పుష్పావతి ,కోశాధికారి ఏ.ఆర్.కుమార్,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లత, పలమనేరు డివిజన్ వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రోషన్ ఆలీఖాన్, కార్యదర్శులు సదాశివ వడయార్,రెడ్డి శంకర్,కార్యవర్గ సభ్యులు పద్మ, సులోచన, మునిరత్నం, సుశీల, నిర్మల, శ్రీదేవి, మురళి కుమారి, ు తదితరులు పాల్గొన్నారు.

## స్పందన సమస్యలను సత్వరమే పరిష్కరించండి

### జిల్లా ఎస్పీ జాషువా

**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:**స్పందన కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ జాషువా పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ జాషువా స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదు దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఆరిఫుల్లా డి.టి.సి డి.ఎస్పీ శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.



## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన మండల కమిటీ సభ్యులు

**సత్యవేడు, మేజర్‌న్యూస్:**తిరుపతి జిల్లా సత్యవేడు మండలం దాసుకుప్పం జడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథక ఆమలను మండల కమిటీ సభ్యులు పరిశీలించారు.జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న జ్యోతి సస్పెండ్ కావడంతో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మండల కమిటీ పరిశీలన చేయడం జరిగింది.సోమవారం ఎంపీడీవో చంద్రశేఖర్,ఎంఈఓ రవి, రెవెన్యూ డిటి రవిచంద్రబాబు తదితరులు జడ్పీ ఉన్నత పాఠశాల సందర్శించి పాఠశాల నిర్వహణను,మధ్యాహ్న భోజన పథక అమలను తనిఖీ చేశారు.ఈ నేపథ్యంలో సురుటుపల్లి ఆలయ చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి,ఎంపీటీసీ బాలయ్య,గ్రామ సర్పంచ్ రవి రెడ్డి తదితరుల సమక్షంలో మండల కమిటీ మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి రుచి చూడడం జరిగింది.ఈ క్రమంలో మహిళా వంట కార్మికులకు పలు సూచనలు ఇచ్చారు.ప్రతిరోజు మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనాన్ని వడ్డించాలన్నారు.తదనంతరం విద్యార్థులు కొందరు ఇంటి వద్ద నుంచి భోజనాన్ని క్యారియర్ ద్వారా తెచ్చుకోవడాన్ని మండల కమిటీ ఆరా చేసింది.విద్యార్థుల ప్రతి ఒక్కరూ పాఠశాలలో సిద్ధం చేస్తున్న భోజనాన్ని తినేటట్టు చూడాలే తప్ప,నాణ్యతలో ఎలాంటి రాజి ఉండకూడదన్నారు. అనంతరం తల్లిదండ్రుల కమిటీ సమావేశం నిర్వహించారు.పాఠశాల హెచ్ఎం జ్యోతి సస్పెండ్ కావడంతో ఒకటి రెండు రోజుల్లోనే సీనియర్ ఉపాధ్యాయులకు హెచ్ఎం ఇన్చార్జి బాధ్యతలకు సంబంధించి జిల్లా విద్యాశాఖ అధికారుల నుంచి ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉన్నట్టు ఈ సందర్భంగా ఎంఈఓ రవి చెప్పారు.



## అగ్నికుల క్షత్రియ సామాజిక వర్గానికి సత్రం కేటాయించాలని వినతి



**పుంగనూరు, మేజర్‌న్యూస్:**శ్రీశైలం పుణ్యక్షేత్రంలో అగ్నికుల క్షత్రియ సామాజిక వర్గ సత్రము కొరకు స్థలం మంజూరు చేయించండని రాయలసీమ అగ్ని వన్నెకుల క్షత్రియ సేవా సంఘం అధ్యక్షులు ఏ.బలరాం సోమవారం విజయవాడలోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధరేశ్వరీనీ మర్యాదపూర్వకంగా కలిసి ఆంధ్రప్రదేశ్లోని ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీశైలంలో అగ్నివన్నెకుల క్షత్రియ సామాజిక వర్గానికి సత్రము నిర్మించుకొనుటకు స్థలం మంజూరు జరిపించడంలో చొరవ తీసుకోవాలని మరియు సహాయ సహకారాలు అందించాలని వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో అగ్ని వన్నెకుల క్షత్రియ జాతీయ అధ్యక్షులు నాగడి సాంబశివరావు, రాయలసీమ ప్రాంత అగ్నివన్నెకుల క్షత్రియ సేవా సంఘం కోశాధికారి గోపికృష్ణ,నెల్లూరు శాఖ కార్యదర్శి జ్ఞానేశ్వర్ రావు,నెల్లూరు శాఖ యూత్ ఫోర్స్ అధ్యక్షులు అనిల్,నాయకులు నరసింహులు,జనార్ధన్,మునీశ్వరుడు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు సహనంతో సేవలందించాలి డాక్టర్ బివి.పట్టాభిరామ్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**శ్రీవారి దర్శనార్థం విచ్చేసే భక్తులకు ఉద్యోగులు సహనంతో సేవలు అందించాలని ప్రముఖ కౌన్సెలింగ్ సైకాలజిస్ట్, వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ బివి.పట్టాభిరామ్ సూచించారు. శ్వేత భవనంలో సోమవారం టీటీడీ ఉద్యోగులకు “విధినిర్వహణలో ఒత్తిడిని అధిగమించడం ఎలా” అనే అంశంపై డాక్టర్ పట్టాభిరామ్ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీటీడీ ఉద్యోగులు ఒత్తిడిని అధిగమించేందుకు పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇతరులు చేసే తప్పిదాలు, మనం చేసిన పనులకు ఫలితం ఆశించడం లాంటి మన ఆధీనంలో లేని కొన్ని పనుల వల్ల ఒత్తిడి పెరుగుతుందన్నారు. మన ఆలోచనలను, పని విధానాన్ని మార్చుకోవడం, ఇతరులతో గౌరవప్రదంగా మాట్లాడడం, గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకోవడం, ఖాళీ సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం తదితర అంశాలు మన ఆధీనంలోనే ఉంటాయన్నారు. వీటిని చక్కగా ప్రణాళిక రూపొందించుకోవడం ద్వారా ఒత్తిడిని అధిగమించవచ్చని వివరించారు. ఉద్యోగులకు నైతిక ప్రవర్తన చాలా ముఖ్యమన్నారు. కొత్త విషయాలను నేర్చుకోవాలని, నిరంతరం వాటిని మెరుగుపరుచుకుంటూ ఉండాలని సూచించారు. కుటుంబానికి మార్గదర్శిగా ఉండాల న్నారు. కుటుంబ సభ్యులకు తగినంత సమయం కేటాయించాలని, ఆప్యాయంగా మాట్లాడాలని, నమ్మకం ఉంచాలని చెప్పారు. ఏ విషయంలో కూడా తొందరపడి వెంటనే తుది నిర్ణయానికి రాకూడదని, ఇతరులతో పోల్చుకుని తమను తాము తక్కువ అంచనా వేసుకోరాదని సూచించారు. క్షమాగుణం అలవర్చుకోవడం వల్ల మనశ్శాంతి కలుగుతుందన్నారు. ప్రతి రోజు ఉదయం ఐదు నిమిషాలు వజ్రాసనంలో కూర్చోవడం, నిటారుగా నిలబడి ఆకాశం వైపు చూడడం వల్ల ఒత్తిడి దూరమవుతుందన్నారు. శ్వేత సంచాలకులు భూమన్ మాట్లాడుతూ టీటీడీ ఉద్యోగులకు ఆరోగ్య విషయాలపై నిపుణులతో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఆసక్తి గల ఉద్యోగులు శేషాచలంలోని తీర్థాలను దర్శించుకునేలా త్వరలో ట్రెక్కింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం ఎస్వీబీసీ ఛైర్మన్ సాయికృష్ణ యాచేంద్రతో కలిసి భూమన్ శిక్షణకు హాజరైన ఉద్యోగులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం, సీవీఎస్వో నరసింహ కిషోర్, క్యాటరింగ్ ప్రత్యేకాధికారి శాస్త్రి, ఉద్యోగులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**కార్వేటినగరం మండలం డీఎం పురం గ్రామం చెందిన అపర్ణ, జ్ఞానవిక జన్మదిన సందర్భంగా వారి తండ్రి ఎంపీటీసీ సభ్యులు కోనేటి దన శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధుల మధ్యలో చిన్నారులు జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. వారి కుటుంబ సభ్యులు ఉష వృద్ధులు పాలొన్నారు.



# సమస్యల పరిష్కారానికి చొరవ చూపండి

### ఫిర్యాదులు స్వీకరించిన ఎస్ ఈ మోహన్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**ప్రజల సమస్యలను పరిష్కారానికి చొరవ తీసుకోవాలని కార్పొరేషన్ సూపరెంటెంట్ ఇంజనీర్ మోహన్ అన్నారు. సోమవారం కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన స్పందన, డయల్ యువర్ కమిషనర్ లో ఆయన డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. స్పందనకు డయల్ యువర్ కమిషనర్ కు వచ్చిన ఫిర్యాదులను కమీషనర్ అతిథి సింగ్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. స్పందనకు 8, డయల్ యువర్ కమిషనర్ కు 46 ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఈ సందర్భంగా మజ్జిగ కాలువ వద్ద 7 ఎకరాలలో నిర్మిస్తున్న నిర్మాణాలను వెంటనే ఆపాలని టౌన్ ప్లానింగ్ తనిఖీలు నిర్వహించి అప్రూవల్ తీసుకున్నారా లేదా పరిశీలించాలన్నారు. హెల్త్ వర్కర్స్ కి తోపుడు బండ్లు బదులు మినీ ట్రక్స్ ఏర్పాటు చేయాలని, అనాధ శవాలను తీసుకెల్లెందుకు వాహనాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. 27వ డివిజన్లోని సచివాలయానికి లిఫ్ట్ ఏర్పాటు చేయాలని, జగనన్న మాల్ వద్ద లిఫ్ట్ ను రిపేరు చేసి వెంటనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కార్పొరేషన్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు నరసింహ చారి వినతి అందజేశారు. తిమ్మినాయుడుపాలెం హరిజనవాడలో తెలుగు గంగ నీటి సరఫరా పైపులైను తవ్వేసి వదిలేసారని, వెంటనే దానిని పూర్తి చేయాలని 50 డివిజన్ కార్పొరేటర్ బోకం అనిల్



కుమార్ వినతి అందజేశారు. ప్రకాశం పార్క్ లో బాత్రూమ్ శుభ్రంగా లేవని, జిమ్ము పరికరాలు తుప్పు పట్టాయని, కొన్ని ఏరియాల్లో డ్రైనేజి సమస్యలపైన పిర్యాధులు ఇచ్చారు. అర్జీలను కమిషన్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చొరవ తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఇంజనీర్ వెంకట్రామిరెడ్డి, రెవెన్యూ అధికారి సేతుమాధవ్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్వేష్ రెడ్డి, మేనేజర్ చిట్టిబాబు, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర రెడ్డి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ బాలసుబ్రమణ్యం, డిఈలు, సూపర్డెంట్లు, ఆర్.ఐలు పాల్గొన్నారు.

### ఓం శక్తి ఆలయ స్థలం కోసం స్పందనలో భక్తుల వినతి

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:**

పట్టణంలో ఓం శక్తి ఆలయ నిర్మాణం కోసం స్థలాన్ని మంజూరు చేయాలని కోరుతూ భక్తులు చిత్తూరు కలెక్టరేట్ కు తరలి వెళ్లారు అక్కడ జరుగుతున్న స్పందన కార్యక్రమంలో పట్టణంలోని కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ సముదాయములో ఐదు సెంట్ల స్థలం ఓం శక్తి ఆలయ నిర్మాణం కోసం కావాలని మహిళా భక్తులు వినతిపత్రం అందించినట్లు తెలిపారు ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి తమకు స్థలాన్ని మంజూరు చేయాలన్నారు ఓం శక్తి మహిళా భక్తులు వినతి పత్రం అందించిన వారిలో ఉన్నారు.



# గృహాల రిజిస్ట్రేషన్ కార్యక్రమం వేగవంతం చేయాలి

### జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** గృహాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని, సాంకేతికపరమైన సమస్యలు ఉంటే స ంబంధిత సిబ్బందితో పరిష్కరించుకోవాలని జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు అన్నారు.సోమవారం జిల్లా సచివాలయం ను ండి జాయింట్ కలెక్టర్ ఆర్డిఓలు, రిటర్నింగ్ అధికారులు, వైద్య శాఖ అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు, ఈవోప ఆ ర్డీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ కొత్త ఓటు నమోదు, తీసివేతలకు సంబ ంధించిన క్లైమ్ ల నివేదికను ఈ నెల 15న రిటర్నింగ్ అధికా రులు జిల్లా ఎన్నికల అధికారికి సమర్పించాలని, ఆరోగ్యశ్రీ కా ర్డుల పంపిణీ వేగవంతం చేయాలని, కులగణనకు సంబం ధించిన వివరాలను వెంటనే అప్డేట్ చేయాలని తెలిపారు. గృహాల రిజిస్ట్రేషన్ కార్యక్రమం వేగవంతం చేయించాలని, కొ న్ని ప్రాంతాలలో సాంకేతికపరమైన సమస్యలు ఉన్నాయని స మాచారం తెలపడం జరిగిందని, దీనికి సంబంధించి సాంకే తిక సమస్యలను పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన బృందం ద్వారా పరిష్కరించుకొని ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. రీసర్వేకి సంబంధించిన పనులను వేగవంతం చేసి మూడవ దశ సర్వే పనులు పూర్తి చేయాలని అన్నారు.

# అసత్యాలు పలకొద్దు మీరు భ్రమలో ఉన్నారు

### తెలుగుదేశం పార్టీ నేత రెడ్డి వారి గురవారెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :**శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం నాయకులు పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు, ఆదివారం శ్రీకాళహస్తి వన్నికుల క్షత్రియ జైత్రయాత్ర పేరుతో నిర్వహించిన సభలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పైన తెలుగుదేశం పార్టీ పైన చేసిన అసత్య వ్యాఖ్యలను సత్య దూరమై నటువంటి మాటలను పత్రిక విలేకరుల సమావేశంలో వన్న రెడ్డి కుల నాయకులు. తీవ్రంగా ఖండించారు, రాష్ట్ర కార్యదర్శి రెడ్డివారి గురువారెడ్డి మాట్లాడుతూ నిన్నటి సభలో వన్నె కుల క్షత్రియులకు తెలుగుదేశం పార్టీ ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వలేదని స్థానిక శాసనసభ్యుడు మధుసూదన్ రెడ్డి, ఎమ్మెల్సీలు సిపాయి సుబ్రమణ్యం, భరత్ కుమార్ మాట్లాడటం జరిగింది. మరి 1985 లో తెలుగుదేశం పార్టీ చంద్రబాబునాయుడు సూచన మేరకు నందమూరి తారక రామారావు శ్రీకాళహస్తి నుంచి శాసనసభకు పంపడం వాస్తవం కాదా అదేవిధంగా తుడా చైర్మన్ అవకాశం కల్పించడం వాస్తవం కాదా అని ఎమ్మెల్యేని ఎమ్మెల్సీలు ప్రశ్నిస్తున్నాం అన్నారు, గెలిచే అవకాశం ఇచ్చి శాసన సభ సీటు ఇచ్చిన పార్టీ తెలుగుదేశం అన్నారు అదేవిధంగా 2014లో సిపాయి సుబ్రమణ్యం తెలుగుదేశం పార్టీలో చేరితే మేమెంతో సీనియర్లుగా ఉన్నా వారిని మెడికల్ అండ్ హెల్త్ బోర్డ్ డైరెక్టర్గా రాష్ట్ర పార్టీ కార్యదర్శిగా వన్నిరెడ్ల కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేసి మొట్టమొదటి చైర్మన్గా అవకాశం కల్పించింది చంద్రబాబు నాయుడు కాదా దీర్ఘకాలం నుండి పార్టీలో ఉన్న మేము అందరం కూడా స్వాగతించడం జరిగింది, అది వారు మరిచి ఈరోజు తెలుగుదేశం పార్టీ మీద చంద్రబాబు నాయుడు మీద విమర్శలు చేయడం చాలా బాధాకరం అన్నారు బీసీలకు చెందిన నాయకులని మున్సిపల్ చైర్మన్ గా జడ్పిటిసిలుగా ఎంపీపీలుగా అవకాశం కల్పించింది తెలుగుదేశం పార్టీ అన్నారు, కుప్పంలో చంద్రబాబునాయుడు వన్నె కుల క్షత్రియులకు కు ఏమీ చేయలేదా అనడం చాలా బాధాకరం అక్కడ ఎంపీపీలుగా జడ్పీ టీసీలుగా ఎక్కువమందికి అవకాశాలు కల్పించింది మార్కెట్ కమిటీ చైర్మన్ గా అవకాశాలు కల్పించింది తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు అన్నారు మరి వన్నె కుల క్షత్రియులను వనిరెడ్లు పల్లె రెడ్లను రాజకీయంగా అత్యున్నత స్థానాన్ని ఇస్తూ చంద్రబాబు నాయుడు గారు వారి సొంత కుటుంబ సభ్యులుగా చూసుకుంటున్నారు శ్రీకాళహస్తి నియోజకవర్గంలోనూ గోపాలకృష్ణారెడ్డి గతంలో వన్నెరెడ్ల కోసం కమ్యూనిటీ భవనం నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా స్థలం ఇప్పించడం జరిగిందన్నారు ఈరోజు వన్నె రెడ్డి కులానికి చెందిన మాలాంటి వారిని ప్రజాస్వామ్యతంగా పోరాటం చేస్తున్నటువంటి మాలాంటి వారిపై అక్రమంగా 307 కేసులు పెట్టి జైళ్లకు పంపి మాతోపాటు కొన్ని వన్నెకుల క్షత్రియ నేతలపై అక్రమ కేసులు నమోదు చేయించింది వైసిపి ప్రభుత్వం మధుసూదన్ రెడ్డి కాదా అని సూటిగా ప్రశ్నిస్తున్నాం అదేవిధంగా కేసులు పెట్టినటువంటి మధుసూదన్ రెడ్డి గారిని నిలదీయాల్సిన బాధ్యత వన్నెకుల క్షత్రియ నాయకులపై ఉందని గుర్తు చేస్తున్నాం కాబట్టి వన్నెకుల క్షత్రియులు అందరూ కూడా అర్థము చేసుకొని మనకు ప్రాధాన్యత ఇచ్చినటువంటి తెలుగుదేశం పార్టీని చంద్రబాబు నాయుడుని కాపాడుకోవాలని విజ్ఞప్తి చేసున్నాం వన్ని రెడ్డి సాధికార కమిటీ సభ్యులు మిన్నల్ రవి మాట్లాడుతూ మరి ఈరోజు మన సోదరులు మాట్లాడుతూ ఉన్నారు మరి ప్రస్తుత ప్రభుత్వంలో ఉన్న శాసనసభ్యుడు మున్సిపల్ చైర్మన్ గున్న పేట రాధారెడ్డి కుటుంబానికి చెందిన బాలాజీ రెడ్డి క్రషర్‌ని ఇబ్బంది పెట్టి ముగించి ఆర్థికంగా దెబ్బ కొట్టింది వాస్తవం కాదా దాన్ని ప్రశ్నించాల్సిన బాధ్యత వన్నెకుల రెడ్డి నాయకులు లేదా అని సూటిగా ప్రశ్నిస్తున్న అన్నారు మరి ఎందరికో రాజకీయ అవకాశాల్ని



మాట్లాడుతున్న తెలుగుదేశం పార్టీ నేతలు

కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీది గోపాలకృష్ణారెడ్డి అన్నారు నన్ను వైస్ చైర్మన్ చేసిన ఘనత తెలుగుదేశం పార్టీది అన్నారు. కాబట్టి ఇప్పటికైనా దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాల్సిన బాధ్యత వన్నెకుల క్షత్రియులపై ఉందని గుర్తు చేస్తున్నాము పార్లమెంటు కార్యవర్గ కార్యదర్శి ఎంఎస్ రెడ్డి మాట్లాడుతూ వన్ని రెడ్డి నాయకులకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చింది తెలుగుదేశం పార్టీ అని అటువంటి పార్టీని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని అన్నారు, కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గురవారెడ్డితో పాటు రాష్ట్ర వనిరెడ్డి, సాధికార కమిటీ నాయకులు విన్నల్ రవి, రాష్ట్ర యువత మీడియా ప్రతినిధి ప్రతాపరెడ్డి, పార్లమెంట్ పార్టీ బీసీ కార్యవర్గ కార్యదర్శి ఎం ఎస్ రెడ్డి, నివేజక వర్గ బిసి అధ్యక్షులు మాజీ వైస్ ఎంపీపీ దొరయరాజు రెడ్డి, ఏర్పేడు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మాజీసర్పంచ్ శివశంకర్ రెడ్డి, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు పి శ్రీనివాసులు రెడ్డి, పార్టీ వన్నికల క్షత్రియ నాయకులు శివారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, యువరాజు రెడ్డి, రమణ, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన మలిక గర్గ్



**(తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్)...** ఎస్ పి మలిక గర్గ్ స్వస్థలం ఢిల్లీ కాగా, 2015 ఐపీఎస్ బ్యాచ్ కు చెందిన అధికారిణిగా పశ్చిమ బెంగాల్ కేడర్ గా నియమించబడ్డారు. పశ్చిమ బెంగాల్లోని చందన్ నగర్ లో ఏసీపిగా, సీరాంపూర్ ఏసీపిగా మరియు డిప్యూటీ కమాండెంట్ రాపిడ్ యాక్షన్ ఫోర్స్ విభాగాల్లో పనిచేసి, అనంతరం ఆంధ్ర ప్రదేశ్ ఐపీఎస్ క్యాడర్ అధికారిగా బదిలీ అయ్యారు. తరువాత ప్రకాశం జిల్లా ఎస్పీగా విధులు సమర్థవంతంగా నిర్వహించి సాధారణ బదిలీపై తిరుపతి జిల్లాకు వచ్చారు.జిల్లా నూతన ఎస్పీ మలిక గర్గ్, బాధ్యతలు స్వీకరించారు. జిల్లా పోలీసు కార్యాలయానికి విచ్చేసిన జిల్లా ఎస్పీకి పోలీసులు గౌరవ వందనంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు ఉత్పన్నం కాకుండా, చట్ట ప్రకారం స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేటట్లు చేయడమే తన ప్రథమ కర్తవ్యం అని అన్నారు. అందు అందుకోసం గతంలో జరిగిన సంఘటనలను బేరీజు వేసుకుని, ప్రతి విషయంపై ఏకాగ్రత పెట్టి వల్లరేబులిటీ మ్యాపింగ్ ప్రకారం ఉత్పన్నమయ్యే సవాళ్లను ఎదుర్కొంటూ ప్రణాళికాబద్ధంగా తగిన బందోబస్తును ఏర్పాటు చేసి పోలీస్ అధికార, సిబ్బందికి ఎప్పటికప్పుడు దిశా నిర్దేశం చేస్తాను. ఇంకా బైండోవర్లు, లైసెన్సుడు ఆయుధాలను సంబంధిత పోలీస్ స్టేషన్లలో డిపాజిట్ చేయించుకుని, వారెంట్లను సకాలంలో అమలు చేసి సజావుగా ఎన్నికలు నిర్వహింప చేస్తానన్నారు.ప్రపంచంలో తిరుపతి తిరుమల చాలా ప్రాముఖ్యమైన ఆధ్యాత్మిక ప్రాంతం.. కాబట్టి ఇక్కడికి వేలాదిమంది భక్తులు యాత్రికులు వస్తూ ఉంటారు. యాత్రికులకు గట్టి భద్రతను, రక్షణను కల్పిస్తూ వారికి ఎలాంటి అసౌకర్యం లేకుండా శాంతి భద్రతలను పరిరక్షిస్తాను. బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి వంటి పర్వదినాలలోనే కాకుండా అనునిత్యం శ్రీవారికి ఉత్సవాలు జరుగుతూ ఉంటాయి. త్వరలో జరగనున్న రథసప్తమికి ఇప్పటి నుంచే కార్యాచరణ చేయడం జరుగుతుం దన్నారు.శాంతి భద్రతల విషయంలో ఎటువంటి రాజీ లేకుండా అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, దానితో పాటు మహిళల భద్రత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. శాంతి భద్రతలు కాపాడటం కోసం హిస్టరీ షీటర్లు, రౌడీషీటర్లు, బ్యాడ్ క్యారెక్టర్లు పై ప్రత్యేక దృష్టి సారించి వారిపై ఏమైనా దర్యాప్తు దశలో కేసులు ఉంటే, వాటిని పి టి కు పంపాలి, పిటిలో ఉంటే, నేర నిరూపణ అయ్యేలాగా కఠిన చర్యలు చేపట్టి షీటర్లకు శిక్ష పడేలాగా శ్రమించాలి. ఇంకా ఎవరైనా అలాంటి వారు ఉంటే వెంటనే వారిపై కూడా షీట్లు తెరచి వారిని కట్టడి చేస్తానన్నారు.మహిళల భద్రత, వారి రక్షణ కొరకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ, మహిళా సాధికారత కొరకు అహర్నిశలు కృషి చేస్తామని, ప్రతి ఒక్క బాధితుడికి తక్షణ పరిష్కారం అందేలా కృషి చేస్తామని, సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి పరుస్తూ జిల్లా పోలీసు శాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్క సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత అందిస్తూ, జిల్లాలో ట్రాఫిక్ సమస్య లేకుండా, అసాంఘిక కార్యకలాపాలు అయినా గుట్కా, గంజాయి, అక్రమ మద్యం, రవాణా అరికట్టడం సమూలంగా నిర్మూలించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని అన్నారు. పోలీసు విభాగం పట్ల ప్రజలలో నమ్మకం, విశ్వసనీయత కలిగే విధంగా అందరి సహకారంతో పోలీసు సేవలను ప్రజలకు మరింత దగ్గర చేసే విధంగా చర్యలు తీసుకుంటా మన్నారు.సమాజంలో వృద్ధులు, స్త్రీలు, పిల్లలు, అణగారిన వర్గాల సమస్యల కు అధిక ప్రాధాన్యత ఇస్తూ, దిశా యాప్ ద్వారా మహిళల సమస్యల పట్ల సేవలను మరింత విస్తృత పరుస్తామని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే వివిధ రకాల సమస్యల పట్ల వెంటనే స్పందిస్తూ త్వరితగతిన పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని, ఆ దిశగా జిల్లాలోని పోలీసు యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తామని తెలిపారు.అంతిమంగా జిల్లా మొత్తాన్ని ఏకతాటిపైకి తెచ్చి ఒక టీం గా తయారుచేసి రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ఎదురయ్యే సవాళ్లను బేరీజు వేసుకుని, ఒక ప్రణాళికా బద్ధంగా కష్టపడి పనిచేసి ఎలాంటి ఘటనలు, అవకతవకలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరిగేటట్లు అధికార, సిబ్బందికి దిశా నిర్దేశం చేస్తానని నూతన జిల్లా ఎస్పీ మలిక గర్గ్ తెలిపారు.జిల్లాలో ఉన్న సమస్యలని పరిశీలించి జిల్లా యొక్క నైసర్గిక స్వరూపాన్ని అవగాహన తెచ్చుకుని పని చేయుటకు ప్రయత్నిస్తూ వివిధ శాఖల సమన్వయంతో మెరుగైన సేవలను తిరుపతి జిల్లా ప్రజలకు అందించేలా చర్యలు చేపడతామన్నారు. అనంతరం జిల్లా ఎస్పీకి పోలీసు ఉన్నతాధికారులు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు

## ఆర్యవైశ్య సంఘం తరపున విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

**తిరుపతి అర్బన్ ఫిబ్రవరి 12 (మేజర్ న్యూస్)**
ఆర్యవైశ్య సంఘం తిరుపతి ఆధ్వర్యంలో ఎస్వీ యూనివర్సిటీలో స్కాలర్స్ విద్యార్థులు చదువు కొరకు వారు కోరిన పుస్తకాలని ఎస్వీ యూనివర్సిటీ లైబ్రరీ ద్వారా వారు చదువుకోడానికి ప్రోత్సహిస్తూ దాదాపుగా 14 రకాల పుస్తకాలని ఒక్కొక్క రకము 5 చొప్పున విద్యార్థులకు చదువుకోవడానికి అందించడం జరిగిందని తిరుపతి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దిండుకుర్తి నరసింహులు తెలిపారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ...ఇలాంటి మంచి కార్యక్రమాల్లో ఆర్యవైశ్య సంఘం ఎప్పుడు ముందుండి కావలసిన వారికి చేదోడు వాదోడుగా ఉంటుందని మంచి భవిష్యత్తు ఉండాలని విద్యార్థుల సౌలభ్యం కొరకు తమ సంఘం పుస్తకాలని ఇవ్వడానికి ముందుకొచ్చిందని సంఘం అధ్యక్షులు దిండుకుర్తి నరసింహులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ సురేంద్ర,చంద్రమౌళి,కృష్ణ, శ్రీధర్,శ్రీదేవి,రాధిక,హేమ తదితరులు పాల్గొన్నారు.



## 30 వేల ఉపాధ్యాయ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయాలి

### ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో మంత్రి పెద్దిరెడ్డి ఇంటి ముట్టడి




**తిరుపతి (అర్బన్) ఫిబ్రవరి 12 (మేజర్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్. షర్మిల పిలుపుమేరకు ఎన్.ఎస్.యు.ఐ,యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో దగా డీఎస్సీ వద్దు,మెగా డీఎస్సీ కావాలి అని,వెంటనే 30వేల ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరుతూ సోమవారం స్థానిక బాలాజీ కాలనీ నుండి ర్యాలీగా వచ్చి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఇంటిని ముట్టడి చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర అధ్యక్షుడు నాగ మధు యాదవ్,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు లక్కారాజు రామారావు, ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెన్నే మల్లికార్జున మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం డీఎస్సీ ద్వారా 25 వేల టీచర్ పోస్టులు విడుదల చేస్తానని మాట చెప్పి,ఇప్పుడు మాట తప్పరని నిరుద్యోగులను పూర్తి మోసం చేశారని విమర్శించారు. నిరుద్యోగులు నిన్ను ఓడించి గద్దె దింపడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు.కావున మెగా డీఎస్సీ ద్వారా 30 వేల టీచర్ పోస్టులు విడుదల చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ ఎస్ యు ఐ,యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంత్రులు ఎమ్మెల్యేలు ముట్టిసామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తిరుపతి యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ప్రేమ్ సాగర్, కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షు లు,స ందీ ప్,శ్రీనివాస్,పవన్ తేజ ,ఎన్ ఎస్ యూ ఐ తిరుపతి అధ్యక్షుడు జవీద్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధ్రువ కుమార్ రెడ్డి,ఏనుముల నరేష్,జనార్ధన్,రాష్ట్ర కమిటీ నాయకులు,జిల్లా కమిటీ నాయకులు, యూనివర్సిటీ నాయకులు,నిరుద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## డిపిటిఓ ఆధ్వర్యంలో.. రోడ్డు భద్రత అవగాహన ర్యాలీ!

**తిరుపతి (అర్బన్)ఫిబ్రవరి 12 (మేజర్ న్యూస్)**
"రోడ్డు భద్రతా మాసోత్సవాలు" కార్యక్రమంలో భాగంగా ఆర్టీసీ జిల్లా ప్రజా రవాణా అధికారి (డిపిటిఓ) తిమ్మాడి చెంగల్ రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం 11-00 గంటలకు ఏపీఎస్ఆర్టీసీ తిరుపతి డిపో మెయిన్ గేట్ నుండి "రోడ్డు భద్రతా అవగాహన ప్రచార ర్యాలీ"ని తిరుపతి డిపో బస్ స్టేషన్ అవుట్ గేట్ నుండి అంబేద్కర్ సర్కిల్, గాంధీ సర్కిల్,ఈస్ట్ పోలీస్ స్టేషన్ మీదుగా తిరుగు సెంట్రల్ బస్ స్టేషన్ వరకు ఈ ర్యాలీని కొనసాగించారు.ఈ కార్యక్రమంలో డిపిడిఓ చంగల్ రెడ్డి,డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ ఎం.భాస్కర్, తిరుపతి డిపో మేనేజర్ టి.బాలాజీ,వివిధ డిపోల సూపర్వైజర్లు, డ్రైవర్లు,కండక్టర్లు మరియు గ్యారేజీ సిబ్బంది, ఇతర సిబ్బంది ర్యాలీకి పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..

మొదటిపేజీతరువాయి....

## నారాయణ.. స్వామి కార్యం నెరవేర్చేనా..?

ముఖ్యంగా రాయలసీమ జిల్లాలలో పలు చోట్ల ఈ మార్పులు చేర్పులతో ప్రజాప్రతినిధులు పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. కొత్త అభ్యర్థులను ప్రకటించిన నియోజకవర్గాల్లో కొన్ని చోట్ల సిట్టింగులు.. ఇంకా ఆశచావక.. చివరి నిముషంలో తమకే చాన్స్ వస్తుందని ఎదురు చూస్తున్నారు. తమ సెగ్మెంట్లకు నూతన ఇన్చార్జిలను ప్రకటించడంతో.. ఇప్పటికే ఇద్దరు తిరుగబాటు జెండా ఎగరవేశారు. మరికొందరని అధిష్టానం బుజ్జగించడానికి ఆపసోపాలు పడుతోంది.మూడో జాబితాలో జీడినెల్లూరు ఎమ్మెల్యే అయిన డిప్యూటీ సీఎం నారాయణస్వామిని చిత్తూరు ఎంపి స్థానం ఇన్చార్జ్గా ప్రకటించి.. చిత్తూరు ఎంపీ రెడ్డెప్పను జీడి నెల్లూరు అసెంబ్లీ స్థానానికి షిఫ్ట్ చేసింది వైసీపీ. అలాగే తిరుపతి ఎంపీ గురుమూర్తిని సత్యవేడు ఇన్చార్జ్గా ప్రకటించారు. సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలాన్ని తిరుపతి ఎంపి స్థానానికి షిఫ్ట్ చేశారు. దాంతో సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పార్టీ పైన అదే విధంగా సీనియర్ మంత్రి పెద్దిరెడ్డి పై నిప్పులు చెరిగి టిడిపి గూటికి చేరడానికి సిద్ధం అయ్యారు.అదే సమయంలో డిప్యూటీ సీఎం నారాయణ స్వామి వర్గం తీవ్ర స్థాయి నిరసనలకు దిగింది. మీటింగులు పెట్టుకుని.. రెడ్డెప్ప వద్దు నారాయణ స్వామి కావాలని తీర్మానాలు చేసింది. ఆ క్రమంలో ఐదో జాబితాలో మాజీ మంత్రి కుతుహాలమ్మ సోదరి కూమారుడు అయిన నూకతోటి రాజేష్ను సత్యవేడు అభ్యర్థిగా ప్రకటించడంతో పాటు.. గురుమూర్తికి తిరుపతి ఎంపి అభ్యర్థిగా మరోసారి అవకాశం కల్పిస్తూ ప్రకటన చేశారు.ఆ జాబితాలో నారాయణస్వామికి తిరిగి జీడినెల్లూరు నుంచి పోటీకి అవకాశం కల్పించారు. దీంతో పాటు రెడ్డెప్పను తిరిగి చిత్తూరు ఎంపి ఇన్చార్జిగా అధిష్టానం ప్రకటించింది. దీని వెనుక మతలబు ఏమిటని ఇప్పుడు నియోజక వర్గ నేతలు తలలు పట్టుకుంటున్నారు. అయితే అసలు కారణం మాత్రం తమిళ మాల సామాజిక వర్గం అని అంటున్నారు రాజకీయ పరిశీలకులు. చిత్తూరు జిల్లాలో తమిళమాలలు కుప్పం, చిత్తూరు, పలమనేరు, పూతలపట్టు, తిరుపతి, జీడినెల్లూరు, నగరి , సత్యవేడు.. కాళహస్తి నియోజకవర్గాలలో ఎక్కువగా ఉంటారు.వారంతా ఎన్నికల సమయంలో తమసామాజిక వర్గానికి చెందిన అభ్యర్థికే అధిక ప్రాధాన్యత ఇస్తారు. ఆ లెక్కలతోనే వైసీపీ గత ఎన్నికలలో పూతలపట్టు నుంచి ఎంఎస్ బాబు, సత్యవేడు నుంచి ఆది మూలం, జీడినెల్లూరు నుంచి నారాయణ స్వామికి అవకాశం కల్పించి గంపగుత్తగా ఓట్లను కొల్లగొట్టింది. టిడిపి మాత్రం ఈ స్థానాలలో తెలుగు మాలలకు అవకాశం కల్పించి దెబ్బతిందన్న విశ్లేషణలు ఉన్నాయి.వచ్చే ఎన్నికలకు మార్పులు చేర్పుల కసరత్తు మొదలుపెట్టిన వైసీపీ.. పూతలపట్టు నుంచి ఎంఎస్ బాబును తప్పించి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్కు ఇన్చార్జి బాధ్యతలు కట్టబెట్టింది. అదే సమయంలో ఆదిమూలాన్ని, నారాయణ స్వామిని ఎంపీలుగా పంపడానికి ప్రయత్నించడం. దాన్ని వారు వ్యతిరేకించడంతో వారి సామాజిక వర్గాలలో అలజడి మొదలయింది.

తమిళ మాల సామాజిక వర్గాలు తమ ప్రాబల్యం చాటుకోవడానికి అంబేద్కర్ సంఘాల పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. ఒక్క చిత్తూరు అసెంబ్లీ పరిధిలో వారివి 13 శాతం ఓట్లు ఉన్నాయి. జీడినెల్లూరులో అత్యధికంగా 28 శాతం ఓటు బ్యాంకు వారిదే.. సత్యవేడులో 27, పూతలపట్టులో 24 శాతం ఓటు బ్యాంకుతో ప్రభావితంగా ఉన్నారు. జిల్లాలోని మిగిలిన నియోజకవర్గాల్లోనూ వారు గణనీయంగానే కనిపిస్తారు.ఆ లెక్కలతోనే వైసీపీలో అంతర్మధనం మొదలైందంటున్నారు. ముఖ్యంగా నారాయణ స్వామి, ఆది మూలం ఆయా సామాజిక వర్గాలలో పట్టు ఉన్న నాయకులు.. వీరు కుప్పం నుంచి సత్యవేడు వరకే కాకుండా.. సూళ్ళురుపేటలో ఉన్న తమిళ మాల సామాజిక వర్గాలతో సత్సంబంధాలు కొనసాగిస్తుంటారు. అదే వర్గానికి చెందిన పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు తప్పించినప్పుడు.. ఆయన ఒక్క రోజు పార్టీ పెద్దలపై విమర్శలు గుప్పించి.. తర్వాత సైలెంట్ అయిపోయారు.

అయితే ఆదిమూలం తీవ్ర స్థాయిలో ఎదురు దాడి చేయడమే కాకుండా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పెత్తనంపై ఒక రేంజ్లో ఫైర్ అయ్యారు. ఇదే సమయంలో తాను దళిత నాయకుడినని గ్రామ స్థాయి నుంచి రాజకీయం తెలుసని హెచ్చరించారు. నారాయణ స్వామి సైతం ఇదే రూటులోకి వెళతారని వైసీపీ పెద్దలు అనుమానించినట్టు కనిపిస్తోంది. అదీకాక టీడీపీ అధినేత చంద్రబాబుతో పాటు అయన సామాజిక వర్గాన్ని సైతం తూర్పార పట్టడంలో నారాయణస్వామి ముందు వరుసలో వున్నారు.

అలాంటి వ్యక్తి తమ మీదా విమర్శల దాడి చేస్తే ఇబ్బందిగా ఉంటుందని భావించారో ? లేక తమిళ మాలల ఎఫెక్ట్ జిల్లా అంతటా పడుతుందని లెక్కలేసుకున్నారో? కాని నారాయణ స్వామికి తిరిగి జీడి నెల్లూరు నుంచే పోటీకి అవకాశం కల్పించారు. మొత్తమ్మీద ఆది మూలం తిరుగుబాటు నారాయణ స్వామికి కలసి వచ్చిందని అంటున్నారు రాజకీయ పరిశీలకులు.



# పాత్రదారులను సస్పెండ్ చేశారు సరే....

**- ప్రజా ప్రతినిధుల ఒత్తిడితోనే అధికారులు బోగస్ ఓట్లు సృష్టించారు**

**- ఎన్నికల కమిషన్ ఆ నలుగురు ప్రజా ప్రతినిధులను సస్పెండ్ చేయాలి**

**- టిడిపి సీనియర్ నాయకుడు వూకా విజయ్ కుమార్**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**తిరుపతి ఉప ఎన్నికల్లో బోగస్ ఓట్ల సృష్టించిన అధికారులను వైసీపీ ప్రభుత్వం సస్పెండ్ చేసి బోగస్ ఓట్లకు అసలు కారకులైన ఆ నలుగురు ప్రజా ప్రతినిధులపై ఎందుకు చర్యలు తీసుకోలేదని, ఈ విషయాన్ని జగన్ ప్రభుత్వానికి వదిలేస్తున్నామని టిడిపి సీనియర్ నాయకులు వుకా విజయకుమార్ ఆరోపించారు. సస్పెండ్ అయిన అధికారులు ఉమ్మడి జిల్లాలోని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి ఆయన తనయుడు అభినయ్ రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిలు అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి ఈ బోగస్ ఓట్లు సృష్టించారన్నారు. అయితే ఆ నలుగురు ప్రజా ప్రతినిధులపై ఎన్నికల కమిషన్ సస్పెండ్ వేటు వేయాలని ఆయన డిమాండ్ చేశారు. దొంగ ఓట్లు సృష్టించిన ప్రజాప్రతినిధులపై చర్యలు ఎందుకు తీసుకోలేదు అంటూ సోమవారం నెహ్రు నగర్ లోని తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తిరుపతి లోక్ సభ బై ఎన్నికలలో దొంగ ఓట్లు సృష్టించిన గతంలో కలెక్టర్లు ఆర్డీవోలను రెవెన్యూ అధికారులను సస్పెండ్ చేయగా ప్రస్తుతం పోలీస్ అధికారులు సైతం సస్పెండ్ చేశారని, దీనికి సూత్రధారులైన ఆ ప్రజా ప్రతినిధులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. దొంగ ఓట్లకు ప్రధాన సూత్రధారులు అయిన వారిని ఎన్నికల కమిషన్ ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హులుగా ప్రకటించాలని జాతీయ ఎన్నికల కమిషన్ ను కోరారు. ప్రజాస్వామ్యాన్ని హత్య చేసి రాజ్యాంగానికి తూట్లు పొడిచిన ప్రజా ప్రతినిధులైన వారిపై చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందని తెలిపారు. ఒక ఐఏఎస్ అధికారిగా రావడం కోసం ఎంతో కష్టపడి చదివి ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపి ప్రజాసేవ కోసం ప్రజా పాలన కోసం గౌరవప్రదమైన ఉద్యోగాలకు వచ్చినటువంటి అధికారులను ప్రలోభాలకు గురిచేసి వారి గౌరవ ప్రతిష్టలను మంట కలిసే విధంగా చేయడమే కాకుండా సమాజంలో విలువ లేకుండా చేసి కుటుంబంలో మర్యాద లేకుండా చేసిన వైసీపీ ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి వారి ప్రజా ప్రతినిధులచే చేయించడం ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటు అన్నారు. అయితే ప్రస్తుతం తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, తన తనయుడు అభినయ్ రెడ్డి ఎలాంటి సిగ్గు ఎగ్గు లేకుండా సస్పెండ్ అయిన అధికారులపై పశ్చాత్తాపం లేకుండా తన ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తున్నాడంటే వీరు ఎలాంటి నాయకులు ప్రజలే గుర్తించాలన్నారు. గతంలో జరిగిన ఎలక్షన్లలో తన తండ్రిని గెలిపించాలంటూ భూమన అభినయ రెడ్డి ఇంటింటికి వెళ్లి తన తండ్రితో సంబంధం లేదు. తాను దగ్గరుండి చూసుకుంటానని ప్రజలను మోసగించి గెలిచారన్నారు. గెలిచిన తరువాత తన దురాగతాలతో పాటు దురాక్రమణలు, అవినీతినీ తిరుపతి ప్రజలు చూస్తున్నారని తెలిపారు. అయితే ప్రస్తుతం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్లి గతంలో తన నాన్నను గెలిపించారని, ప్రస్తుతం తనకు ఒక అవకాశం ఇవ్వాలని కోరుతున్నారన్నారు. అయితే తిరుపతి ప్రజలు మీరు చేస్తున్నటువంటి అన్యాయాలు అన్నిటిని గమనిస్తున్నారని, దీనికి తగిన గుణపాటాన్ని చెబుతారని ఆయన తెలిపారు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తన తనయుడు జగన్మోహన్ రెడ్డి కొన్ని వేల కోట్లను అక్రమంగా సంపాదించారని, ప్రస్తుతం ఆయనే ముఖ్యమంత్రిగా ఉండటంతో కొన్ని లక్షల కోట్లను దోచుకుంటున్నారన్నారు. ఇదే దారిలో తిరుపతి ఎమ్మెల్యే కుమారుడు జగన్మోహన్ రెడ్డి బాటలోనే నడుస్తున్నారని, దీనిని తిరుపతి ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేశారు. తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి కానీ ఆయన తనయుడు అభినయ రెడ్డి షాడో ఎమ్మెల్యేగా ఉన్నాడో మేయర్ గా ఉన్నాడో డిప్యూటీ మేయర్ గా ఉన్నాడో తెలియడం లేదని, ఈ మూడు పదవులను అడ్డం పెట్టుకొని తిరుపతిని శాసిస్తున్నారని ఆరోపించారు. మళ్లీ అభినయ్ రెడ్డిని నమ్మితే తిరుపతి ప్రశాంతతతో పాటు అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా మార్చేస్తారన్నారు. ఆయనను ప్రజలు నమ్మద్దని ఆయన హితవు పలికారు. రానున్న ఎన్నికల్లో బిఎల్వోలు సచివాలయ ఉద్యోగులు పారదర్శకంగా తమ విధులను నిర్వహించి తమ గౌరవప్రదమైన ఉద్యోగాలకు భంగం కలిగించుకోకుండా చూసుకోవాలని తెలియజేశారు. ప్రభుత్వ అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వహించి ప్రజలకు ప్రతిపక్ష పార్టీలకు సహకరించి అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధుల మాటలు విని బోగస్ ఓట్లుకు పాల్పడకుండా మీ విలువలను మీరు కాపాడుకోవాలని, అలాగే ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఆయన తెలియజేశారు. ఇప్పటికైనా ఎన్నికల కమిషన్ ఓటర్ లిస్టులను రీ సర్వే చేయించి బోగస్ ఓట్లను ఏరివేసిన పిదప ఎన్నికలను నిర్వహిస్తే బాగుంటుందని స్పష్టం చేశారు. ఇప్పటికే జిల్లాతో పాటు అనేక నియోజకవర్గాలలో దొంగ ఓట్లను చాలావరకు ఓటర్ లిస్టులో చేర్చారని, వీటన్నిటిని తొలగించి నూతన ఓటర్ లిస్టును తయారుచేసి సజావుగా జరిగే విధంగా చేయాలని ఎలక్షన్ కమిషన్ ను కోరారు.

## స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ,

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :**

రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు ఈ నెల 15 వ తేదీ ఉదయం 9:30 గంటలకు శ్రీకాళహస్తి పట్టణం బాబుగ్రహారం మునిసిపల్ ఉన్నత పాఠశాలలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఒక్క రోజు (బిగినర్స్ కోర్స్) శిక్షణ నిర్వహించనున్నారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రతినిధి టి రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొట్టంబేడు, బిఎన్ కండ్రిగ, శీకాళహసి, ఏర్పేడు, కె వి బి పురం మండలాల ప్రభుత్వ, ప్రైవేటు ప్రాథమిక, ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు హాజరు కావాలని డీఈఓ వి. శేఖర్ ఆదేశించారు. ఈ మేరకు ప్రతి పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్స్ ప్రారంభించాలని ఇందుకోసం ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాల నుంచి ఉపాధ్యాయులు పంపాల్సిందిగా కోరారు



## భక్తులకు సహనంతో సేవలందించాలి

**డాక్టర్ బివి.పట్టాభిరామ్**

(తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్)... శ్రీవారి దర్శనార్థం విచ్చేసే భక్తులకు ఉద్యోగులు సహనంతో సేవలు అందించాలని ప్రముఖ కౌన్సెలింగ్ సైకాలజిస్ట్, వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ బివి.పట్టాభిరామ్ సూచించారు. తిరుపతిలోని శ్వేత భవనంలో సోమవారం టీటీడీ ఉద్యోగులకు "విధినిర్వహణలో ఒత్తిడిని అధిగమించడం ఎలా" అనే అంశంపై డాక్టర్ పట్టాభిరామ్ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీటీడీ ఉద్యోగులు ఒత్తిడిని అధిగమించేందుకు పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇతరులు చేసే తప్పిదాలు, మనం చేసిన పనులకు ఫలితం ఆశించడం లాంటి మన ఆధీనంలో లేని కొన్ని పనుల వల్ల ఒత్తిడి పెరుగుతుందన్నారు. మన ఆలోచనలను, పని విధానాన్ని మార్చుకోవడం, ఇతరులతో గౌరవప్రదంగా మాట్లాడడం, గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకోవడం, ఖాళీ సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం తదితర అంశాలు మన ఆధీనంలోనే ఉంటాయన్నారు. వీటిని చక్కగా ప్రణాళిక రూపొందించుకోవడం ద్వారా ఒత్తిడిని అధిగమించవచ్చని వివరించారు. ఉద్యోగులకు నైతిక ప్రవర్తన చాలా ముఖ్యమన్నారు. కొత్త విషయాలను నేర్చుకోవాలని, నిరంతరం వాటిని మెరుగుపరుచుకుంటూ ఉండాలని సూచించారు. కుటుంబానికి మార్గదర్శిగా ఉండాలన్నారు. కుటుంబ సభ్యులకు తగినంత సమయం కేటాయించాలని, ఆప్యాయంగా మాట్లాడాలని, నమ్మకం ఉంచాలని చెప్పారు. ఏ విషయంలో కూడా తొందరపడి వెంటనే తుది నిర్ణయానికి రాకూడదని, ఇతరులతో పోల్చుకుని తమను తాము తక్కువ అంచనా వేసుకోరాదని సూచించారు. క్షమాగుణం అలవర్చుకోవడం వల్ల మనశ్శాంతి కలుగుతుందన్నారు. ప్రతిరోజు ఉదయం ఐదు నిమిషాలు వజ్రాసనంలో కూర్చోవడం, నిటారుగా నిలబడి ఆకాశం వైపు చూడడం వల్ల ఒత్తిడి దూరమవుతుందన్నారు. శ్వేత సంచాలకులు భూమన్ మాట్లాడుతూ టీటీడీ ఉద్యోగులకు ఆరోగ్య విషయాలపై నిపుణులతో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఆసక్తి గల ఉద్యోగులు శేషాచలంలోని తీర్థాలను దర్శించుకునేలా త్వరలో ట్రెక్కింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం ఎస్వీబీసీ ఛైర్మన్ సాయికృష్ణ యాచేంద్రతో కలిసి భూమన్ శిక్షణకు హాజరైన ఉద్యోగులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం, సీవీఎస్వో నరసింహ కిషోర్, క్యాటరింగ్ ప్రత్యేకాధికారి శాస్త్రి, ఉద్యోగులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలను పాటించండి ఎంవిఐ సుప్రియ

**పుంగనూరు, మేజర్‌న్యూస్:**ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటించి ప్రమాదాలను అరికట్టాలని ఎంవిఐ సుప్రియ కోరారు. సోమవారం స్థానిక అంబేద్కర్ సర్కిల్లో ఆర్టీసీ డిపో మేనేజర్ సుధాకరయ్య, వైయస్సార్ ఆర్టీసీ మజ్దూర్ అధ్యక్షుడు జయరాంరెడ్డి మరియు సిబ్బంది డ్రైవర్లతో కలిసి రోడ్డు భద్రత వారోత్సవాల ర్యాలీ నిర్వహించారు. ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎంవిఐ మాట్లాడుతూ, ప్రతి వాహనదారుడు అన్ని రికార్డులను ఏర్పాటు చేసుకోవాలని లైసెన్సులు కచ్చితంగా తీసుకోవాలని హెచ్చరించారు. అలాగే సురక్షితంగా గమ్యం చేరేందుకు మితిమీరిన వేగం నిర్లక్ష్యం ఉండరాదు అన్నారు. సెల్ ఫోన్లో మాట్లాడడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, చిన్నపిల్లలకు వాహనాలను ఇవ్వడంతో ప్రమాదాలు తీవ్రమై రోడ్డుపై అమాయక ప్రజల ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరి లోనూ మార్పు రావాలని సూచించారు. ప్రమాదాలను పరిశీలిస్తే మితిమీరిన వేగం, చిన్నపిల్లలు వాహనాలు నడపడం ఎక్కువగా కనిపిస్తున్నాయని తెలిపారు. తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు ఈ విషయాలలో కఠినంగా వ్యవహరించకపోతే కుటుంబాలు వీధిన పడతాయని హెచ్చరించారు.

# తర్కతాండవం గ్రంథంపై చర్చ గోష్టి ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం పది రోజులు పాటు జరిగే ద్వైత వేదాంత శాస్త్రంలోని తర్కతాండవం అనే గ్రంథంపై చర్చాగోష్టి ను సోమవారం ఘనంగా ప్రారంభించారు. రమారంజన్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమానికి బెంగళూరులోని పూర్ణ ప్రజ్ఞా సంశోధన మందిరం డైరెక్టర్ ప్రొఫెసర్ ఎ.వి నాగసంపిగే, విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్సార్ కృష్ణమూర్తి ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వానం చేసి కార్యక్రమాన్ని ఆరంభించారు. ఈ సందర్భంగా నాగసంపిగీ మాట్లాడుతూ ద్వైత వేదాంతశాస్త్రంలో తర్కతాండవం అనే గ్రంథము అత్యంత సుప్రసిద్ధమైనదని, ఆ గ్రంథంలోని న్యాయ శాస్త్రం అంశాలను ద్వైత వేదాంతరీత్యా ఖండనం మొదలైన విశిష్ట అంశాలను ఈ పది రోజుల చర్చా గోష్టి ద్వారా ప్రత్యంశాన్ని కూడా పంక్తి అనుసరించి అధ్యయనం చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఇటువంటి గొప్ప గ్రంధాన్ని అధ్యయనం చేసే కార్యశాలను ఇక్కడ ప్రారంభించడం ఎంతో అభినందనీయమన్నారు. విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్సార్ కృష్ణమూర్తి మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా వివిధ శాస్త్రాల్లో ఉన్న అంశాలను విద్యార్థులకు, అధ్యాపకులకు శాస్త్రాజ్ఞానాన్ని సరళంగా తెలియజేయాలనే లక్ష్యంతో ఈ జాతీయస్థాయి కార్యశాలను ఏర్పాటు చేశామని చెప్పారు. అందులో భాగంగా ద్వైత వేదాంత శాస్త్రంలో ప్రత్యేకించి న్యాయశాస్త్రీయ అంశాలను ద్వైత వేదాంతరీత్యా ఖండించేటువంటి తర్కతాండవ గ్రంథాన్ని అధ్యయనం చేయడం జరుగుతుందని వివరించారు. విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వేదాంత శాస్త్రజ్ఞానాన్ని పొందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వేదాంత విభాగంలోని ఆచార్యులను ఆయన అభినందించారు. అనంతరం అకాడమిక్ డీన్ ప్రొఫెసర్ టి.వి.రాఘవచార్యులు మాట్లాడుతూ వేదాంత శాస్త్రం అనేటువంటిది ఆధ్యాత్మిక తత్వాన్ని తెలియజేసే అటువంటి గొప్ప శాస్త్రముని అటువంటి శాస్త్రంలో నిక్షిప్తమైనటువంటి జ్ఞానాన్ని ఈ కార్యశాల ద్వారా అందరికీ అందించడం జరుగుతుందని తెలియజేశారు. తదనంతరం దర్శన సంకాయ డీన్ ప్రొఫెసర్ వి.విష్ణు భట్టాచార్యులు మాట్లాడుతూ దర్శన స్కూల్ ద్వారా ఈ పది రోజుల ద్వైత వేదాంత సంబంధిత తర్కకాండవనే శాస్త్ర అధ్యయన కార్యక్రమాన్ని ద్వైత విభాగం ద్వారా చేపట్టడం ఎంతో ఆనందదాయకమని, ప్రతి ఒక్కరు



కూడా ఈ తర్కతాండవం అనే గ్రంథంలో ఉన్న విషయాలను చక్కగా తెలుసుకోవాలని సూచించారు. అనంతరం ద్వైత వేదాంత విభాగ అధ్యక్షులు ఆచార్య నారాయణ మాట్లాడుతూ ద్వైత వేదాంతం ద్వారా ఈ కార్యాశాలను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతుందని, అధ్యాపకులు విద్యార్థులు అందరూ కూడా ఈ శాస్త్రాన్ని అధ్యయనం చేయడానికి ఈ కార్యశాలలో పాల్గొని శాస్త్ర జ్ఞానాన్ని పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ద్వైత వేదాంత ఆచార్యులు డాక్టర్ శంకర్ నారాయణ అడిగ, ఇతర విభాగ అధ్యాపకులు, విశ్వవిద్యాలయంలోని విభిన్న విభాగాల ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కలెక్టర్ సారూ...
# సిసియల్‌ఏ ఉత్తర్వులు అమలు చేయండి

**సి.యల్.డి.పి.భూములు 70 ఎకరాలు ఆక్రమణ... ఎన్ని సార్లు పిర్యాదు చేసినా నిమ్మకు నీరెత్తినట్లు రెవిన్యూ సిబ్బంది... వెంటనే చర్యలు తీసుకోమని సి.సి.యల్.ఏ నుండిం ఉత్తర్వులు వచ్చి నేటికి ఆరు నెలలు దాటిన వైనం**



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:**మండలంలోని దుర్గసముద్రం గ్రామపంచాయతీ నందు చారాల సి.యల్.డి.పినందు ప్రభుత్వం వారు బడుగు బలహీనుల అభివృద్ధి కోసం 1992-93 వ సంవత్సరం సుమారు 170 ఎకరాల ప్రభుత్వ భూమిని కో-ఆపరేటివ్ జాయింట్ ఫార్మింగ్ సొసైటీల పేరుతో దాదాపు 34 లక్షల నిధులతో ఇచ్చింది.అందులో చారాల గ్రామానికి చెందిన మాజీ నక్సలైట్,చీటర్,కే.డి నెంబర్ 3 ఐన కుళ్ళాయి రమణ అను వ్యక్తి ప్రెసిడెంటుగా.మరికొందరు మెంబర్లు గా కమిటీ ఏర్పాటు చేసి అభివృద్ధి నిధులను లబ్దిదారుల సమగ్ర భూ అభివృద్ధికి ఉపయోగించుకోకుండా తన అవసరాలకోసం ఉపయోగించుకున్నారు .అంతేకాకుండా లబ్దిదారులకు ప్రభుత్వం ఇచ్చిన పట్టా ఒకచోట ఉంటే భూమి ఇతను ఎక్కడ చూపిస్తే అక్కడ లబ్దిదారులు సాగుచేసుకోవాల్సిందే అలా అందరిని బెదిరించుకొని కొంతమంది ఆర్థిక పరిస్థితి ని ఆసరాగా చేసుకొని మీ భూమి చదును చేయాలి ఇక్కడ సంతకాలు పెట్టండి అని చెప్పి కొందరి వద్ద ఖాళీ నాన్ జుడీషియల్ స్టాంపు పేపర్ల పై సంతకాలు చేయించుకున్నారు.అతను ఎక్కడ భూమి చూపించి ఇదే నీదని చెప్తే అక్కడ వ్యవసాయం చేయాల్సిందే. ప్రస్తుతం 74 లబ్దిదారులకు గాను కేవలం6-7 మంది మాత్రమే అక్కడ వ్యవసాయం చేస్తున్నారు. సదరు భూమికి పట్టాదారు పాసు పుస్తకాలు ఇచ్చి 30 సంవత్సరాలు గడుస్తున్ననూ కొందరికి తమ భూమి ఉందా? లేదా? అనికూడా తెలియని వారు ఇంకా ఉన్నారు.ఒక సారికూడా సాగుచేయని వారు కూడా ఉన్నారు. అభివృద్ధి నిధులు పారా వర్కర్ల సహాయం తో స్వాహా,సూక్ష్మబిందుసేద్యం పరికరాలు రాత్రికి రాత్రే అమ్మేశారు. బోరుబావుల మోటార్లు సైతం అమ్మేశారు. క్రమేపి అతని పేరు కుళ్ళాయి రమణ ను అడివి రమణ గా మార్చుకొని భూపో రాట కమిటి ఏర్పాటు చేసి చౌడేపల్లి, పెద్దపం జాణి, పుంగనూరు, రామసముద్రం, సోమల, స దుం, గంగవరం, పలమనేరు, నిమ్మన పల్లి మం డలాలలో తమ అనుచరులతో భూదానం భూమి పేరుతో దాదాపు ఐదు నుండి పది కోట్లు వసూలు చేశాడు.అంతేకాకుండా ఎవరివద్దనైతే సంతకాలు తీసుకున్నాడో వారిభూములను ఇతను పూర్తిగా లాక్కోవడం జరిగింది.ఎవరైనా ప్రశ్నిస్తే తన అనుచరులతో దాడిచేయించేవాడు.ఇదిలా ఉండగా 2016 వ సంవత్సరం గ్రామస్థుడైన ఉత్తరాది హరిప్రసాద్ ఇతడు చేసిన మోసాల పై వ్యాసం రాశాడని అతన్ని తన అనుచరులతో కొట్టించడం జరిగింది.తర్వాత ఉత్తరాది హరిప్రసాద్ గ్రామం లో ఇలా జరిగిందని బయటి ప్రాంతాలకు వెళ్ళి పనుచేసుకుంటుంటే ఉత్తరాది హరిప్రసాద్ ని చంపేశామని,అతని బాడికూడా దొరకకుండా చేశామని ప్రచారం చేసుకున్నాడు.అదితెలిసిన ఉత్తరాది హరిప్రసాద్ తిరిగి గ్రామానికి వచ్చి తిరిగి సదరు భూముల పై పోరాటం ప్రారంబించి సమాచార హక్కు చట్టం 2005 ను ఉపయోగించి సదరు సి.యల్.డి.పి కి చెందిన భూముల తాలుకూ స్కెచ్ లు,పత్రాలు సంపాదించాడని 2020 నందు ఉత్తరాది హరిప్రసాద్ ను చంపాలని అతని పొలం వద్ద నాటు బాంబులు ఏర్పాటు చేశాడు.తృటిలో తప్పించుకోనేందుకు ప్రయత్నించిన ఉత్తరాది హరిప్రసాద్ తన పెంపుడు కుక్కలైన జానీ,టామీలను పోగొట్టుకున్నాడు.ఈ విషయం పైన చౌడేపల్లి పోలీస్టేషన్ నందు 145/2020 గా కేసు నమోదైనది.ప్రస్తుతం కోర్టుపరిధి లో ఉన్నది.ఎవరైనా భూముల వద్దకు మావి అని వెళ్తే అడవి రమణ కుమారులు ,అతని అనుచరులు దాడులు చేస్తున్నారు. ఇప్పటికి ఇతని వద్ద ఇతగాడి ఇంటి లో ప్రజలను మోసం చేసి రాయించుకున్న స్టాంపుపత్రాలు,కర్నాటక వాసులకు,ప్రక్క గ్రామస్థులకు అమ్మిన పత్రాలు,నకిలీ పాసుపుస్తకాలు,ఒరిజినల్ పాసుపుస్తకాలు ఉన్నాయి. ఇతడికి దుర్గ సముద్రం గ్రామ రెవిన్యూ సహాయకులు,గ్రామ రెవిన్యూ అధికారి అండదండలు పుష్కలంగా ఉన్నాయి.అంతే కాకుండా ఒక రిటైర్డ్ పంచాయతీ కార్యదర్శి అతను దుర్గసముద్రం లో ఉన్నాడని అతని వద్ద సదరు భూమికి సంబందించిన రికార్డులు, పాసుపుస్తకాలు ఉంచినట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయినా పట్టువిడవని ఉత్తరాది హరిప్రసాద్ సదరు సి.యల్.డి.పి భూముల పైన చౌడేపల్లి తాహాశిల్దార్,సబ్ కలెక్టర్ మదనపల్లి,రెవిన్యూ డివిజన్ మారిన తర్వాత పలమనేరు ఆర్.డి.ఒకు జిల్లా కలెక్టర్ చితూరు వారికి పిర్యాదులు చేయగా ఎటువంటి చర్యలు లేవని చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ మంగళగిరి వారికి మార్చి 2023 న పిర్యాదు చేయగా సి.యల్.డి.పి. వారు తక్షణ చర్యలు తీసుకోమని మే 2023 న జిల్లా కలెక్టర్ వారికి ఉత్తర్వులు ఇచ్చారు.ఐనా ఎటువంటి ఫలితం లేదని తిరిగి జులై 2023 న సంబందిత అధికారుల పైన చర్యలు తీసుకోవాలని,అలాగే చారాల గ్రామం లో అడవి రమణ ప్రభుత్వ డ్రైనేజి కాలువను పూర్తిగా పూడ్చివేసి దానిపైన ప్రహరి నిర్మాణము చేశాడని స్పందన లో రెండుమూడుసార్లు పిర్యాదు చేసినా లాభం లేదని పంచాయతీ అధికారులు ప్రహరీని కూల్చడం లేదని అధికారుల పైన చర్యలు తీసుకోవాలని చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ మంగళ గిరి వారికి పిర్యాదు చేశారు.అక్కడి నుండి చిత్తూరు జిల్లా కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకోవాలని ఉత్తర్వులు వచ్చిననూ పట్టించుకోని చిత్తూరు జిల్లా కలెక్టర్ ఇప్పటి కైనా తక్షణ చర్యలు తీసుకోవాలని లబ్దిదారులు కోరుచున్నారు.

## మఠం స్థలంలో ఆక్రమణల తొలగింపు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**శ్రీస్వామి హథీరాంజీ మఠంకు చెందిన స్థలంలో నగరంలోని చిరు వ్యాపారులు అనుమతులు లేకుండా దుకాణాలను ఏర్పాటు చేసుకొన్నారని, భవిష్యత్తులో మఠం భూమికి రక్షణ లేకుండా పోతుంది అనే ఉద్దేశంతో మఠం డిప్యూటీ కలెక్టర్, ఫిట్ పర్సన్ రమేష్ నాయుడు ఆదేశాలతో ఏఈఓ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నడుమ దుకాణాలను, తడికల షెడ్లను తొలగించారు. తిరుపతి తిరుచానూరు ప్రధాన మార్గాన్ని ఆనుకుని ఉన్న తిరుపతి పట్టణ లెక్క దాఖల సర్వే నెంబరు 54లో గల 11 ఎకరాల హథీరాంజీ మఠం భూమి ఉంది. దేశవ్యాప్తంగా హథీరాంజీ మఠంకు చెందిన భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని సుప్రీంకోర్టు మఠం భూములు విషయంలో సుదీర్ఘ విచారణ చేపట్టిన నేపథ్యంలో ఆక్రమణల తొలగింపులకు ప్రాధాన్యం వచ్చింది. కాగా ఆక్రమణల తొలగింపు సమయంలో సిపిఐ నాయకులు అక్కడకు చేరుకొని చిరు వ్యాపారులకు మద్దతుగా నిలిచారు. మఠం భూములు అన్యాక్రాంతం అవుతున్న స్థలాలను గుర్తించి వాటిని కూడా స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ తొలగింపు కార్యక్రమంలో మఠం సిబ్బంది సీతారాం, మధు, తులసి, కిరణ్ పాల్గొన్నారు.

## వైభవంగా మారమ్మ తల్లి ప్రాణప్రతిష్ట

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:**చౌడేపల్లి చెరువు సమీపంలో ఉన్న గ్రామ దేవత మారెమ్మ తల్లి విగ్రహ ప్రాణ ప్రతిష్ట అత్యంత వైభవంగా నిర్వహించారు. వేద పండితులు సత్యనారాయణ శర్మ, శిష్యబృందం పవిత్ర వేద మంత్రోచ్ఛరణల మధ్య గణపతి పూజ, ప్రత్యేక పూజలు,హెూమాలు ప్రాణప్రతిష్ట వైభవంగా జరిపించారు. వందలాది మంది భక్తులకు అన్నదాన సేవను చేశారు. కృష్ణశిలతో అమ్మవారి ప్రతిమను తయారు చేశారు నిత్య పూజలతో పాటు మండల పూజలు చేయించనున్నారు..ఈ కార్యక్రమంలో దాతలు నాయిని సుధాకరమూర్తి, రఘు స్వామి, గడ్డం రెడ్డి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ఫిబ్రవరి 14 నుండి 16 వరకు మహతిలో
## దక్షిణ భారత సంగీత నృత్యోత్సవం

**తిరుపతి సిటీ మేజర్ న్యూస్ :** శ్రీ వేంకటేశ్వర సంగీత, నృత్య కళాశాల, ఎస్వీ నాదస్వరం, డోలు పాఠశాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 14 నుంచి 16వ తేదీ వరకు తిరుపతి మహతి కళామందిరంలో కళావైభవం పేరిట దక్షిణ భారత సంగీత నృత్యోత్సవం నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 14వ తేదీ ఉదయం 10 గంటలకు శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతా రమ్యానంద భారతి ఆశీస్సులతో కార్యక్రమం ప్రారంభమవుతుంది. ఫిబ్రవరి 16న సాయంత్రం 6.45 గంటలకు ముగియనుంది. పద్మశ్రీ డాక్టర్ ఎల్లా వెంకటేశ్వరరావు, శ్రీ పసుమర్తి రామలింగ శాస్త్రి తదితర ప్రముఖ కళాకారులు ఉపన్యసిస్తారు. పలు రాష్ట్రాల విద్యార్థులు సంగీత, వాద్య, నృత్య ప్రదర్శనలతో అలరించనున్నారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ లీలావిలాసం, శ్రీరామ కథాసారం, భక్త ప్రహ్లాద యక్షగానం తదితర నృత్య ప్రదర్శనలు ఇవ్వనున్నారు. పూర్వ ప్రిన్సిపాళ్లను, అధ్యాపకులను సన్మానిస్తారు. డీఈవో డాక్టర్ ఎం భాస్కర్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఉమా ముద్దుబాల ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

## సినీ నటుడు చిరంజీవిని కలిసిన నాయకుడు



కార్వేటినగరం, మేజర్‌న్యూస్:కార్వేటినగరం మండలం ముక్కరవాణి పల్లి పంచాయతీ మరియు ఎంఎం విలాసం పంచాయతీ చెందిన జనసేన పార్టీ నాయకులు దేవ రామచంద్ర, చామంతి సురేష్ హైదరాబాదులోని చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ నందు పద్మ విభూషణ్ గ్రహీత డాక్టర్ కొణిదెల చిరంజీవిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

## ఓటర్ నమోదు యాప్‌లపై అవగాహన కల్పించాలి- డిఆర్డిఎ పిడి తులసి

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ఓటు ప్రాధాన్యత పై ప్రభుత్వం నిర్దేశించిన యాప్ ల పై గ్రామీణ ప్రాంతాల్లోనే మహిళలకు సంపూర్ణ అవగాహన కల్పించడానికి స్వయం సహాయక సంఘ సభ్యులు కృషి చేయాలని చిత్తూర్ డి ఆర్ డి ఏ పి డి తులసి పిలుపునిచ్చారు.భారత ప్రజాస్వామ్య దేశంలో ఓటుకు అత్యంత ప్రాధాన్యత ఉందని, ప్రతి ఓటరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాల ఏర్పాటుతో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మహిళలకు ఆర్థిక పరమైన పలు అంశాలపై అవగాహన కలిగిందని, ఇదే తరహాలో గ్రామీణ ప్రాంతాల్లోని మహిళల్లో ప్రజాస్వామ్య విలువలను పెంచి, ఓటు విలువ దాని ప్రాధాన్యతపై అవగాహన కల్పించడానికి జిల్లాలోని 31 మండలాల్లో సమాచార కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇందులో భాగంగా ఎన్నికల సంఘం నిర్దేశించిన ఓటర్ల హెల్ప్ లైన్ యాప్, సి విజిల్‌తో పాటు సాక్ష్యం యాప్ లపై మండల సమాఖ్యలో ముమ్మర చర్చ విధంగా కార్యాచరణ ప్రణాళికలను రూపొందించినట్లు పేర్కొన్నారు. ముందుగా ఈ యాప్ లపై ఏపీఎంలకు శిక్షణ ఇవ్వడం తదుపరి వీరి ద్వారా డి ఆర్ డి ఏ కింది స్థాయి సిబ్బందికి ఎమ్మెస్ ఓలకు ప్రత్యేక శిక్షణ తరగతుల ద్వారా అవగాహన కల్పించాలని నిర్ణయించమన్నారు. మై ఓట్ మై డ్యూటీ అన్న నిదానంతో గ్రామీణ ప్రాంతాల్లో అర్హత కలిగిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయడం, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటును సద్వినియోగం చేసుకునే విధంగా సంఘ సభ్యులు కృషి చేయాలన్నారు. ఎన్నికల సంఘం ఓటర్ నమోదు అర్హత కలిగిన యువతీ యువకులు తమ ఓటు ను నమోదు చేసుకోవడానికి హెల్ప్ లైన్, దివ్యాంగులు ఓటు హక్కును వినియోగించుకునే సాక్ష్యం యాప్, సి విజిల్ యాప్ లను అందుబాటులోకి తెచ్చిందని వీటిపై అందరికీ అవగాహన కల్పించాలని లక్ష్యంతో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. యువతను చైతన్యపరచడానికి ఫ్లాష్ మాబ్, గ్రామీణ మహిళల్లో ఓటు హక్కు వినియోగం తదితర అంశాలపై ఇటీవల మండల స్థాయి నుంచి



జిల్లా స్థాయి వరకు స్వయం సహాయక సంఘ సభ్యులు ద్వారా వర్క్ షాప్ నిర్వహించడంతోపాటు ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. అలాగే మండల కేంద్రాల్లో ఇందుకోసం ప్రత్యేక ఏర్పాటు చేసిన సమాచార కేంద్రాల్లో ఓటర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియతో పాటు ఈవీఎంల వినియోగం తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు అత్యంత విలువైందని దీన్ని సద్వినియోగం చేసుకునే విధంగా గ్రామీణ మహిళను సంఘ సభ్యులు చైతన్యపరచడానికి కృషి చేయాలని విన్నవించారు.

# డిప్యూటీ సీఎం విమర్శించే

## అర్హత థామస్ నీకు లేదు : దూది మోహన్



**పెనుమూరు, మేజర్‌న్యూస్** :రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి విమర్శించే అర్హత థామస్ నీకు లేదని జిల్లా వైకాపా కార్యవర్గ సభ్యుడు మోహన్ అన్నారు. సోమవారం పెనుమూరు లో విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టి ప్రజల పక్షాన నిలబడి నాయకుడు డిప్యూటీ సీఎం నారాయణ స్వామి పై అనుచిత వాక్యాలతో హేళన చేస్తూ ఆయనపై నోటికి వచ్చినట్లు మాట్లాడితే, నీకు తగిన బుద్ధి చెప్పాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. అనంతరం మైకాపా జిల్లా జాయింట్ సెక్రెటరీ మునీంద్ర మాట్లాడుతూ నియోజకవర్గంలో నువ్వు చేపట్టే కార్యక్రమానికి రాని దళితుల దళితులను డబ్బులతో మభ్యపెట్టి వారిని కార్యక్రమాలకు పిలుచుకునే నీచ రాజకీయం నీలాంటిదని అలాంటి రాజకీయాలు డిప్యూటీ సీఎం నారాయణస్వామి ఎన్నడు చేయలేదని తెలిపారు. నియోజకవర్గంలో ఎక్కడ డిప్యూటీ సీఎం కార్యక్రమం జరిగి న చందంగా స్వచ్ఛందంగా ప్రజలు తరలి వస్తారు. రాబోవు ఎన్నికల్లో దేశం పార్టీ భూస్థాపితం కావడం ఖాయమని ఆయన ఎద్దేవా చేశారు . ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ మనోహర్, బీసీ సెల్ అధ్యక్షుడు పండరీనాథ్, వైస్ ప్రెసిడెంట్ కడియాల మహేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రమేష్ ,రవి, తదితరులు పాల్గొన్నారు.

## స్వామి అమ్మవార్లకు వెండి దర్పణం విరాళం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్**:శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు శ్రీకాళహస్తి పట్టణం వాస్తవ్యులు ధర్మకర్తల మండలి సభ్యులు కొండూరు సునీత, నరసింహులు దంపతులు స్వామి అమ్మవార్లకు దీపారాధనకు ఉపయోగించే వెండి దర్పణాన్ని సుమారు ఒక లక్ష పదివేల రూపాయలు విలువచేసే వెండి దర్పణాన్ని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి సమక్షంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో దేవస్థానానికి విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి సభ్యులు మున్నా రాయల్, బుల్లెట్ జయశ్యామ్, రమా ప్రభ, లక్ష్మీ, పసల సుమతి, ప్రత్యేక ఆహ్వాన సభ్యులు జూలకంటి సుబ్బా రావు, చింతామణి పాండు, శ్రీదేవి, ఆలయ అధికారులు ఏఈఓ ధనపా ల్, దేవస్థాన ప్రధాన అర్చకులు, కరుణాకర్ గురుకుల్, వేద పండితులు అర్ధగిరి, పట్టణ ప్రముఖులు లక్ష్మీపతి, వెంకటసుబ్బయ్య భక్తులు పాల్గొన్నారు.

# నవరత్నాల ద్వారా ప్రతి కుటుంబం అభివృద్ధి - బియ్యపు వాణిరెడ్డి,

**తొట్టంబేడు మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం,బసవయ్య పాలెం,చర్చ కాంపౌండ్, ఎస్ టి కాలనీ, జ్ఞానం కండ్రిగ,హరిజన వాడ గ్రామాలలో ప్రతి గడపలో జగనన్న పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులతో మమేకమవుతూ తాము గెలిచినప్పటి నుండి అనునిత్యం ప్రజా సేవలో తరిస్తూ కరోనా కష్టకాలంలో మీకు తోడుగా నిలిచిన తన భర్త బియ్యపు మధుసూదన్ రెడ్డికి మీ అందరి ఆశీర్వాదాలు ఇవ్వాలని కోరారు. మరో 2 నెలలలో ఎన్నికలు రానున్న సందర్భంగా నాలుగు సంవత్సరాలు మీకు కనిపించకుండా పోయిన వాళ్ళందరూ నేడు మీ అందరిపై అబద్ధపు ప్రేమను చూపిస్తూ మోసం చేయాలని చూస్తున్నారు వారిని అసలు నమ్మకండి. బియ్యపు శ్రీవాణి రెడ్డికి తట్టంబేడు మండల అధ్యక్షుడు ఉన్నం వాసునాయుడు, ఎంపీపీ ఉన్నం నిర్మలమ్మ మరియు మండల వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కొన్నలి రమేష్, వెంగళరావు, భాస్కర్ నాయుడు, మురళి నాయుడు ,ముకుంద నాయుడు,వాసు, మూని రాజ, రాజ శేఖర్, తీర్థ రామన్,లక్ష్మి, దీపక్ ,శేఖర్ రెడ్డి, నాగమణి,కోవి చంద్రయ్య నాయుడు, మణి నాయుడు, గంగాధర్, భాస్కర్ రెడ్డి,నెలవల్ల ప్రసాద్ ,చంద్ర బాబు, భక్తవత్సలం మరియు మండల నాయకులు, కార్యకర్తకు పాల్గొన్నారు.

# జి జే యం సేవ కార్యక్రమాలకు అనుమతి

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:**జిజేఎం చారిటబుల్ ట్రస్ట్ నగరంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు కార్పొరేషన్ అనుమతి ఇవ్వాలని రాష్ట్ర హైకోర్టు సోమవారం ఆదేశాలు జారీ చేసినట్లు జిజేఎం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గురజాల జగన్ మోహన్ తెలియజేశారు. సోమవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిజేఎం మాట్లాడుతూ గత కొన్ని రోజుల క్రితం వాకర్స్ అసోసియేషన్ అభ్యర్థన మేరకు కట్టమంచి చెరువు గట్టుపై ఏర్పాటు చేసిన సిమెంటు బెంచీలు ఇతర వసతులు ఏర్పాటు చేయడానికి అనుమతి లేదని మునిసిపల్ అధికారులు వాటిని తొలగించారు. ఇందులో భాగంగా హైకోర్టును ఆశ్రయించగా ట్రస్ట్ తరఫున ప్రముఖ హైకోర్టు న్యాయవాది దొడ్ల కిషోర్ కుమార్ న్యాయస్థానానికి తన వాదనలు వినిపించి చిత్తూరు నగరంలో జిజేఎం చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలను కొనసాగించేందుకు కార్పొరేషన్ అనుమతి ఇవ్వాలని హైకోర్టు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నా రు. కోర్టులో జిజేఎం చారిటబుల్ ట్రస్ట్ తరఫున వాదించి నెగ్గిన హైకోర్టు న్యాయవాది దొడ్ల కిషోర్ కుమార్‌కు జి జే ఎం అభినందనలు తెలియజేశారు.

# తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేయండి - రిషిత రెడ్డి

**శ్రీకాళహస్తి రూరల్ మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి మండలం యార్లపూడి గ్రామం నందు ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని, బొజ్జల సుధీర్ రెడ్డి కి మద్దతు ఇవ్వాలని, ప్రతి ఇంటికి వెళ్లి అభ్యర్థించారు. బొజ్జల సుధీర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఇంటింటి ప్రచారానికి యార్లపూడి గ్రామ ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమం లో క్లస్టర్ ఇంచార్జి రంగినేని చెంచయ్య



నాయుడు, యూనిట్ ఇంచార్జి కృష్ణ రెడ్డి , రఘు ,పాపిరెడ్డి,రవీంద్రనాద్ రెడ్డి, మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నరు,

# మెగా డీఎస్సీ కాదు దగా డీఎస్సీ



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి జగ న్ మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న సమయ ంలో తాము అధికారంలోకి వచ్చిన వెంటనే 50 వేల టీచర్ పోస్టులను భర్తీ చేస్తామని ఇచ్చిన హామీ ఐదు సంవత్సరాలు పూర్తి కావస్తున్న నెరవేర్చలేకపోయారని, ప్రస్తుతం ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో 6,100 టీ చర్ పోస్టులకు సర్కార్ నోటిఫికేషన్ విడుదల చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాష్ట్రంలో సుమారు 12 నుంచి 13 లక్షల మంది నిరుద్యోగ యువతలు డిఈడి, బిఈడి, ఎం ఈ డి చేసి గత కొన్ని సంవత్సరాలు ఎదురు చూస్తున్నారు. ఇటువంటి పరిస్తులలో మెగా డీఎస్సీ అని నోటిఫికేషన్ విడుదల చేసి నిరుద్యోగులను దగా చేయాలని చూస్తున్నారన్నారు.

## 25 కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు

**కుప్పం, మేజర్‌న్యూస్:**కుప్పం మండలం వేపూరు మిటపల్లి గ్రామపంచాయతీ ఎస్సీ కాలనీకి చెందిన 25 కుటుంబాలు వైసీపీని వీడి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం టిడిపిలో చేరిన వారికి ఎమ్మెల్సీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వీరితో పాటు కుప్పం మునిసిపాలిటీ పరిధిలోని సామగుట్టపల్లెకు చెందిన పలువురు వైసీపీని వీడి టిడిపిలోకి చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కే కన్నన్, డాక్టర్ వెంకటేష్ సహాయ సహకారాలతో తెలుగుదేశం పార్టీలో చేరామని, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు లక్ష ఓట్ల మెజారిటీ కోసం తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ ఇన్చార్జి పీఎస్ మునిరత్నం, నాయకులు ప్రేమ్ కుమార్, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.




# చండీ హెూమం, రుద్ర హెూమం మండపాలు ప్రారంభం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో కాళికాదేవి ఆలయ ప్రాంగణంలో చండీ హెూమం, రుద్ర హెూమం మండపాలును శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు చేతుల మీదుగా పున్న ప్రారంభించిరు. ముందుగా ఆలయ అర్చకులుచే పూజాది కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ గతంలో చండీ హెూమం రుద్ర హెూమంనీ ఒకేసారి నిర్వహిస్తున్నారు. గతంలో అయితే చండీ హెూమం రుద్ర హెూమం వేరువేరుగా నిర్వహించేవారు. అదేవిధంగా కనీసం పదిమంది భక్తులు కూడా హెూమాన్ని నిర్మించడానికి వీడు లేకుండా ఉండేది. అయితే సుమారు 11 లక్షల వ్యయంతో ఆధునికరణ చేసి చండీ హెూమం రుద్ర హెూమం గతంలో లాగా వేరువేరుగా నిర్వహించడానికి ఏర్పాటు చేశామని తెలిపారు. భక్తులు కూడా సుమారు 50 మంది హెూమములో పాల్గొనే విధంగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈరోజు శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం చేశామని తెలిపారు. అదేవిధంగా నూతన మండపంలో శాసనసభ్యులు మొదటి హెూమ్ టికెట్లు కొనుగోలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి సభ్యులుమున్నా రాయల్,బుల్లెట్ జయశ్యామ్, కొండూరు సునీత, లక్ష్మి, రమాప్రభ, పసల సుమతి, ప్రత్యేక ఆహ్వానిత సభ్యులు జూలకంటి సుబ్బారావు, చింతామణి పాండు, శ్రీదేవి, ఆలయ ప్రధాన అర్చకులు, కరుణాకర్ గురుకుల్, ఏఈఓ ధనపాల్, వేద పండితులు అర్ధగిరి పట్టణ ప్రముఖులు కొండూరు నంద, లక్ష్మీపతి, వెంకటసుబ్బయ్య కాంట్రాక్టర్ తేజు మరియు దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల్లో సాహిత్యంపై ఇష్టాన్ని పెంచాలి: సుభాషిణి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**చిన్నతనం నుంచి పిల్లలకు సాహిత్యం పై అవగాహన కల్పిస్తూ సాహిత్యం అలవర్చుకునేందుకు తోడ్పాటు నివ్వాలని ఇంచార్జ్ తెలుగు శాఖ అధ్యక్షులు డా.వై.సుభాషిణి తెలిపారు. శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి తెలుగు అధ్యయన శాఖలో తెలుగు సాహితీ సమితి ఉపన్యాస కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇంచార్జ్ తెలుగు శాఖ అధ్యక్షులు డా.వై.సుభాషిణి అధ్యక్షత వహించారు. ఆమె మాట్లాడుతూ1994 నుంచి నేటికీ కూడా సాహితీ సమితి కార్యక్రమాలు ఈ శాఖలో నిర్విఘ్నంగా ముందుకు సాగుతున్నాయిన్నారు. పిల్లల్లో సాహిత్యం పట్ల ఇష్టాన్ని పెంపొందించుకోవడం, పిల్లల్లో దక్షతని, ఇష్టాన్ని, నిర్దిష్టతని కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని, పెద్దల నుంచి నేర్చుకున్న విషయాలను, రేపటి తరాలకు అందించాలనేదే ధ్యేయం చెప్పారు. ఈ కార్యక్రమానికి వ్యక్తగా శ్రీగోవిందరాజస్వామి ఆర్ట్స్ కళాశాలలో, సంస్కృత అధ్యాపకులుగా ఉన్న డా.కే.కోటేశ్వరయ్య విచ్చేసి సంస్కృత పంచ మహాకావ్యాలు అనే అంశం మీద మాట్లాడుతూ సంస్కృత భాష అన్ని భాషలకు మూలం అన్నారు. వీరు పంచ మహాకావ్యాల్లో రఘువంశం, కుమార సంభవం, కిరాతార్జునీయం, శిశుపాల వధ, నైషద చరితం లోని ప్రధాన ఘట్టాలను ప్రస్తావించారు. ప్రసిద్ధమైన అంశాలను గూర్చి, మహాకావ్యం అంటే ఏమిటో, దానిలో ఉన్న నిగూఢతను గూర్చి ఆసక్తికర విషయాలను, అష్టాదశ వర్ణనలు గురించి వివరించారు. పిల్లలు సాహిత్య విలువలను అందిపుచ్చుకోవాలన్నారు. తెలుగు సాహితీ సమితి కార్యక్రమానికి సలహాదారుగా విచ్చేసిన డా.డి.యువశ్రీ మాట్లాడుతూ తెలుగు భాష ఔన్నత్యాన్ని తెలియజేసే శాఖ అధ్యయన శాఖ అని అన్నారు. సాహితీ సమితి కార్యక్రమానికి మంచి స్ఫూర్తి ప్రదాతలు చెప్పే విషయాలు ప్రధానమైనవిఅని, అటువంటి వారితో సందేశం ఇప్పించడం ఆనందదాయకం అని అన్నారు. కార్యక్రమానికి డా.బి.లక్ష్మీ ప్రియ, ఎన్.సుమలత, విద్యార్థిలు పాల్గొన్నారు.



# జనసేనలో ముస్లింలకు సముచిత స్థానం ఉంటుంది

**జనసేన, తెలుగుదేశం అధికారంలోకి రాగానే కార్వేటి నగరంలో ఈద్గా ఏర్పాటు చేస్తాం**

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):**, కార్వేటి నగరం మండలం, కార్వేటి నగరం గ్రామపంచాయతీ, ముస్లిం కాలనీలో జనం కోసం జనసేన భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జనసేన నియోజకవర్గం ఇంచార్జి యుగంధర్ పొన్న సతీమణి స్రవంతి రెడ్డి హాజరయ్యారు. ప్రతి ఇంటికి వెళ్లి భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా స్రవంతి రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత పద్మ సరస్సు లేఔట్ లో ముస్లిం సోదరులకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయకపోగా, అది కరోనా సమయమైనప్పటికీ వారికోసం ఒకరోజు నిరసన దీక్ష చేయగా, అధికారులు వారికి ఇళ్ల పట్టాలు మంజూరు చేయడం జరిగింది. అదే రోజు ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామిని ఇళ్ల పట్టాలు ఇవ్వలేదని జనసేన ఆఫీసు ముందు చేసిన నిరసన దీక్షకు జనసేన ఇన్చార్జి యుగంధర్ పొన్న మరియు నాయకుల మీద కేసు నమోదు చేశారు. ఈ ఈ విధంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో వేలాది కార్యక్రమాలు నియోజకవర్గంలో ఉన్న ప్రజల కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం పోరాటాలు ధర్నాలు నిరసనలు నిరాహార దీక్షలు ఆమరణ నిరాహార దీక్షలు చేసారు. అందుకే ఒకసారి జనసేన పార్టీకి అవకాశం ఇవ్వండి అని ముస్లిం సోదరులకు విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. జనసేన, తెలుగుదేశం అధికారంలోకి రాగానే కార్వేటి నగరంలో ఉన్న ముస్లిం సోదరులకు ఏదిగా ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. జనసేన పార్టీలో ఈ రాష్ట్రంలో ముస్లింలకు సమచితమైన స్థానం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోకార్వేటి నగరం టౌన్ ప్రెసిడెంట్ రాజేష్, కార్వేటి నగరం మండల అధ్యక్షులు శోభన్ బాబు, , జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, మండల బూత్ కన్వీనర్ మండి సురేష్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు సెల్వి, టౌన్ ఉపాధ్యక్షులు చిరంజీవి ,చంద్ర, ప్రధాన కార్యదర్శి మహేంద్ర, మీన, కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి రుద్ర, పాలసముద్రం మండల అధ్యక్షులు లతీష్, నియోజకవర్గ బూత్ కన్వీనర్ యతీశ్వర్ రెడ్డి, వెదురు కుప్పం మండల ఉపాధ్యక్షులు మునిరత్నం శెట్టి, ప్రధాన కార్యదర్శి బెనర్జి, కాపు యువసేన మండల అధ్యక్షులు మాదాసి వెంకటేష్, జనసైనికుడు సునీల్, సీనియర్ నాయకులు రూపేష్ , వీరమహిళ మంజుల పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్ కుమార్ కి అభినందనలు తెలిపిన శైలజ చరణ్ రెడ్డి



**ఐరాల,(మేజర్ న్యూస్)...**పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలంలో సోమవారం. వైఎస్సార్సీపీ ప్రచారాన్ని ప్రారంభించిన శుభ సందర్భంగా పూతలపట్టు ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్ కుమార్,చిత్తూరు ఎంపీ రెడ్డప్పలకు పుష్పగుచ్చమిచ్చి అభినందనలు తెలిపిన శైలజ చరణ్ రెడ్డి దంపతులుఈ కార్యక్రమంలో ప్రసాద్, వైఎస ఆర్సిపి నాయకులు సర్పంచులు ఎంపీటీసీలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన బీజేపీ ఎన్నికల ప్రచారం..మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి



**, శ్రీకాళహస్తి మేజర్ న్యూస్**: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి పిలుపుతో రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్ సూచనలు మేరకు శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల్లో పల్లెకు పోదాం కార్యక్రమాన్ని వాడవాడలా ఘనంగా బీజేపీ నేతలు నిర్వహించారు. తొట్టంబేడు మండలం విరూపాక్షిపురం గ్రామ పంచాయతీ నందు జిల్లా సెక్రటరీ, అసెంబ్లీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి గ్రామ ప్రవాసిగా ఓబీసీమోర్చా మండల అధ్యక్షులు పుచ్చకాయల రమేష్ యాదవ్ గ్రామ వాసిగా పాల్గొని విరూపాక్షిపురం 261పోలింగ్ బూత్ కమిటీ సభ్యులు సమావేశాన్ని ఏర్పాటు చేసి సార్వత్రిక ఎన్నికల్లో కమిటీ సభ్యులు వ్యవహరించవలసిన ప్రణాళికలు గురించి, ఓటర్లు జాబితా గురించి, పన్నా ప్రముఖ్ గురించి, బీజేపీకి ఓటింగ్ శాతం భారీగా పెంచడం మొదలైన అంశాలు గురించి కార్యకర్తలతో మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి చర్చించారు. తదుపరి మండల పార్టీ అధ్యక్షులు వేడం కృష్ణయ్యతో పాటు బీజేపీ కార్యకర్తలతో కలసి ఇంటింటికీ తిరుగుతూ కేంద్ర బీజేపీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజానీకానికి వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేయడం జరిగింది. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ ఎన్నికల నగారా కార్యకర్తలు వినూత్న రీతిలో మోగించారని తెలిపారు. కేంద్రంలో మరొక్కమారు నరేంద్రమోదీ శ్రీకాళహస్తిలో ఒక్కమారు కోలా ఆనంద్ కుమార్ కి అవకాశం కల్పించాలని ఓటర్లను అసెంబ్లీ పార్టీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ, శ్రీకాళహస్తి అసెంబ్లీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, మండల పార్టీ అధ్యక్షులు వేడం కృష్ణయ్య, ఓబీసీ మోర్చా జిల్లా సెక్రటరీ పెద్దపాలెం రవి అచ్చారి, ఓబీసీమోర్చా మండల అధ్యక్షులు పుచ్చకాయల రమేష్ యాదవ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు చొక్కాని రవిచంద్ర, యువమోర్చా మండల అధ్యక్షులు సింగమాల కుమార్, పి.కాటయ్య, టి. గోపాల్, ఆర్. శివ, టి. రమేష్, పి. రామయ్య, వై. స్వాతి, బి. మధు, వి చెంచురెడ్డి, పి. శ్రీనివాసులు, వి. చెంచయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాళ్ళబూదుగూరు సచివాలయాన్ని తనిఖీ చేసిన ఆర్డీవో

**శాంతిపురం మేజర్ న్యూస్...**ప్రభుత్వం చేపట్టిన పేదలకు ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ కార్యక్రమాన్ని కుప్పం ఆర్డీవో శ్రీనివాసులు రాళ్ళబూదుగూరు సచివాలయంలో పరిశీలించారు. వివిధ పథకాలను తప్పనిసరిగా నోటీసు బోర్డులో చూపించాలని, పథకాన్ని నేరుగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత సచివాలయ సిబ్బందిపై వుందన్నారు. సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసి సచివాలయ సిబ్బంది హాజరు పట్టిక, మూవ్‌మెంట్ రిజిస్టర్‌ను పరిశీలించారు. అధికారులు సమయపాలన పాటించాలని తెలిపారు. సచివాలయంలోని రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు చేశారు. సచివాలయ ఉద్యోగుల హాజరు శాతం, సచివాలయానికి వచ్చే ప్రజల సమస్యలపై వచ్చే దరఖాస్తులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సచివాలయ సిబ్బందికి తగుసూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కౌలేష్, ఆర్ ఐ మధు,పంచాయతీ కార్యదర్శి వనిత,సుబ్రమణ్యం మరియు సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నా



# తొండవాడలో ఎన్.ఎస్ .ఎస్ శిబిరం ప్రారంభం

**వారం రోజులు పాటు జరిగే ఈ శిబిరంలో పలు సేవా కార్యక్రమాలు**




**చంద్రగిరి మేజర్ న్యూస్...**తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం తొండవాడలో శ్రీ పద్మావతిమ్మ నర్సింగ్ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ ఎస్ ఎస్ క్యాంపును ప్రారంభించారు. వారు రోజులపాటు నిర్వహించే ఈ క్యాంపును శ్రీ పద్మావతమ్మ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ సరోజమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈనెల 18వ తేదీ వరకు తొండవాడలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. తొండవాడ గ్రామ ప్రజలకు పరిసరాల పరిశుభ్రత ఇంటి వద్ద వ్యర్థాలను తొలగించే విధానం, మద్యపానం ధూమపానం వలన వచ్చే అనారోగ్య సమస్యలు, ఫోను వాడకం వల్ల వచ్చే సమస్యల పై అవగాహన కల్పిస్తామని తెలిపారు. మహిళలకు క్యాన్సర్ పై అవగాహన కల్పించి గర్భ క్యాన్సర్ పై పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 50 మంది పైగా వాలంటీర్లతో పాటు కళాశాల బోధన బోధన సిబ్బంది పాల్గొంటారని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ సూర్య సాయి, గ్రామీణ ఆరోగ్య కేంద్రం హెల్త్ ఆఫీసర్ డాక్టర్ శశికళ, గ్రామపంచాయతీ సర్పంచ్ దీపిక రెడ్డి, నర్సింగాపురం సింగిల్ విండో బ్యాంక్ చైర్మన్ మల్లం చంద్రమౌళి రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ లీలావతి, అసిస్టెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ముని రేఖ ఇతర అధికారులు వాలంటీర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ కాంగ్రేస్ పార్టీ ని గెలిపించండి

**మళ్ళీ వై ఎస్ జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయాలి**

ఐరాల మండలంలోని కురపల్లి,వద్రం పల్లి,చినకంపల్లి తదితర గ్రామాలలో వైఎస్ఆర్సిపి పూతలపట్టు నియోజకవర్గం శాసనసభ అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్ , చిత్తూరు జిల్లా పార్లమెంటు అభ్యర్థి సోమవారం రెడ్డప్పలుపర్యటించి రానున్న ఎన్నికల్లో వైఎస్ ఆర్సిపి కి ఓట్లు వేసి రెండో విడత వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ని మళ్ళీ ముఖ్యమంత్రి చేయాలని కోరారు ఈకార్యక్రమంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ రాయలసీమ రీజినల్ చైర్ పర్సన్ శైలజ చరణ్ రెడ్డి ,మండల వై ఎస్ ఆర్ సి ఎకన్వీనర్ పి.చం ద్ర శేఖర్ రెడ్డి (బుజ్జి రెడ్డి) మండలం ఎంపీపీ ,వైస్ ఎంపీపీ లు ,మండల పార్టీ నాయకులు సర్పంచులు ఎంపీటీసీలు అనుబంధ విభాగాల అధ్యక్షులు రాష్ట్ర జిల్లా మండల స్థాయి పార్టీ నాయకులు పాల్గొని ప్రతి గడపకు వెళ్లి జగనన్న చేసిన సంక్షేమ కార్యక్రమా లను గుర్తు ెట్టుకుని మరొక్కసారి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవడానికి మన ఎమ్మెల్యే అభ్యర్థి అలాగే ఎంపీ గారిని ఫ్యాన్ గుర్తు మీద ఓట్లు వేసి గెలిపించాలని కరపత్రాలు పంచుతూ నాయకులు కార్యకర్తలు ఉత్సాహంగా ఎన్నికల ప్రచారాన్ని ముందుకు నడిపించారు. ప్రచార పర్వంలో అవ్వ తాతలు గత ఐదు సంవత్సరాల ముందు ఎమ్మెల్యేగా పనిచేసిన ప్రస్తుత ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్ గారిని గుర్తుపెట్టుకుని ఎంతో అభిమానంతో పలకరిస్తూ వారి యొక్క దీవెనలు అందిస్తూ తప్పకుండా గెలిపిస్తామని చెప్పడం జరిగింది.

## కంచనపల్లి సచివాలయం ప్రారంభం,



**తొట్టంబేడు మేజర్ న్యూస్:** తొట్టంబేడు మండలం, కంచనపల్లి గ్రా మం నూతన సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను ఎమ్మెల్యే బియ్య పు మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఉన్నం వాసు నాయుడు, కోవి చంద్రయ్య నాయుడు, జడ్పిటిసి మునిరత్నం, సర్పంచ్ పద్మమ్మ, సిద్దయ్య, ఎంపీటీసీ రవీం దర్ నాయుడు,వైస్ సర్పంచ్ గోవిందయ్య, సుధీర్ రెడ్డి, శ్రీరాములు రెడ్డి, ధనంజయ రెడ్డి, నాగూరయ్య, గణేష్, సుబ్బరాయుడు ,వెంక టేష్, కృష్ణయ్య ,సురేష్ బాబు, బిట్టు, జయరామయ్య, ఎల్లయ్య, గంగ య్య, వెంకటాద్రి ,మాధవాచారి, నాగరాజు, భక్తవత్సలం నాయుడు, గజేంద్రనాయుడు ,మునిరత్నం, రామయ్య, పాపయ్య, పోలమ్మ, రవి, ఈశ్వరయ్య, రఘురామయ్య, కృష్ణ స్వామి నాయుడు, దాము నాయు డు ,రాజయ్య, గుడ్లూరు వెంకట్రామానాయుడు, కొన్నలి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తొట్టంబేడు సచివాలయం ప్రారంభం

తొట్టంబేడు గ్రామంలొ నూతన సచివాలయం భవనం, రైతు భరోసా కేంద్రం, వైస్సార్ విలేజ్ క్లినిక్ ప్రారంభోత్సవాలను ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సోమవారం ప్రారంభించారు, బీడీ కాలనీలో జగనన్న పాల వెల్లువ మహిళా డైరీ సహకార కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఉన్నం వాసు నాయుడు, కోవి చంద్రయ్య నాయుడు, జడ్పిటిసి మునిరత్నం, సర్పంచ్ సుబ్రమణ్యం, సర్పంచ్ గోపాల్, బోర్డు మెంబర్ భాస్కర్, గంగాధర్, రవి, వెంకీ, ధర్మయ్య, కొన్నలి రమేష్,విజయ భాస్కర్, చింతా రాజేంద్ర, మాభాష, షబ్బీర్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎమ్మార్వో బాధ్యతలు స్వీకరణ

**కండ్రిగ మేజర్ న్యూస్,** బి ఎన్ కండ్రగ తాహాశీల్దార్ భార్గవి సాధారణ బదిలీలో భాగంగా బదిలీ అవ్వడం జరిగింది ప్రస్తుత తాహాశీల్దార్ గా పి.ఎండి ఆలీఖాన్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం తాహాశీల్దార్ మాట్లాడుతూ నిత్యం ప్రజా సేవలో ఉంటూ ప్రజల సమస్యలు పరిష్కార మార్గమై పనిచేస్తానని ఆయన తెలిపారు. తాహాశీల్దార్ కు సిబ్బంది సత్కరించడం జరిగింది.



# మంచి రోజులు వస్తున్నాయి...!!

**30 ఏళ్ల చరిత్రను తిరగరాయబోతున్నాం...!!ఎన్నికలు అక్రమార్కులపై ఈసీ కొరడా...!!**

**చంద్రగిరిలో కూడా కొందరిపై వేటు తప్పదు...!!బిబి టీడీపీ మహిళా నేత పులివర్తి సుధారెడ్డి**



చంద్రగిరి, మేజర్ న్యూస్.. చంద్రగిరి నియోజకవర్గానికి మంచి రోజులు వస్తున్నాయని, 30 ఏళ్ల చరిత్రను తిరగరాయబోతున్నామని చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి అన్నారు. "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని", "బాబు ఘూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె చిన్నగొట్టికల్లు మండలం, దీన్ దార్లపల్లి పంచాయతీ, కమ్మపల్లి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా టీడీపీ, జనసేన నాయకులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. పులివర్తి సుధారెడ్డి ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. మినీ మేనిఫెస్టో లోని అంశాలపై అవగాహన కల్పించారు. అడ్డదారులు, దొడ్డిదారులలో గత రెండు సార్లు గెలుపొందిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మూడోసారి కూడా అదే పంథా కొనసాగించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. నియోజకవర్గ వ్యాప్తంగా 35వేలకు పైగా దొంగ ఓట్లు నమోదయ్యాయని ఆమె చెప్పారు. తిరుపతి లోక్ సభ ఎన్నికల్లో అధికార పార్టీ విజయానికి సహకరించిన ఐఏఎస్ అధికారి గిరీషా, రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోగా.. తాజాగా పోలీసు అధికారులపై కొరడా ఝుళిపించింది. ఓటర్ ఐడీ కార్డులు అక్రమంగా డౌన్‌లోడ్ చేసిన వ్యవహారంలో ఇద్దరు సీఐలు, ఓ ఎస్ఐతో పాటు హెడ్ కానిస్టేబుల్‌పై సస్పెన్షన్ వేటు వేసింది. కేసు దర్యాప్తులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అప్పటి తిరుపతి వెస్ట్ సీఐ శివప్రసాద్, ఈస్ట్ సీఐ శివప్రసాదరెడ్డి, ఎస్ఐ జయస్వాములు, హెడ్ కానిస్టేబుల్ ద్వారకానాథ రెడ్డిలను ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సస్పెండ్ చేస్తూ డీఐజీ అమ్మిరెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. అదేవిధంగా ప్రస్తుత అలిపిరి సీఐ అబ్బన్నను, అప్పటి అలిపిరి సీఐ దేవేంద్ర కుమార్‌ను వీఆర్‌కు బదిలీ చేసిన అంశాన్ని గుర్తు చేశారు. చంద్రగిరిలో దొంగ ఓట్లు నమోదుకు సహకరించిన, సహకరిస్తున్న కొందరు అధికారులపై కూడా వేటు తప్పదని పులివర్తి సుధారెడ్డి స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటును హరించే హక్కు ఎవ్వరికి లేదన్నారు. అడ్డదారుల్లో సంపాదన, పదవులు కోసం ప్రాకులాడి నియోజకవర్గాన్ని సర్వనాశనం చేశారని మండిపడ్డారు. చంద్రగిరి నియోజకవర్గాన్ని తిరిగి గాడిలో పెట్టగల సత్తా, దమ్ము, ధైర్యం పులివర్తి నానికి మాత్రమే ఉందని మరోసారి ఆమె స్పష్టం చేశారు.



# వైనాట్ చంద్రగిరి..!!

**భారీ మెజార్టీ సాధించబోతున్నాం..!!సరికొత్త చరిత్ర సృష్టిదాం..!!**

**దొంగ, బోగస్ ఓట్లు పై చర్యలు ఇంకెప్పుడు?**

**యాత్ర 2 దర్శక, నిర్మాతకు రూ.20 కోట్లు**

**ప్రభుత్వ భూమి దారాదత్తం చేస్తారా...?**

**.ఇంటింటి ప్రచారంలో పులివర్తి నాని**

**చంద్రగిరి, మేజర్ న్యూస్...** వైసీపీ అరాచక పాలనతో ప్రజలు విసుగు చెందారని, ఒక్క అవకాశం అంటే నమ్మి ఓట్లు వేసిన ప్రజలు ఈ ప్రభుత్వం మాకొద్దు మహాప్రభో అంటున్నారని చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. 30 ఏళ్లుగా చంద్రగిరిలో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టలేదని ఈసారి "వైనాట్ చంద్రగిరి" అనే నినాదం క్యాడర్ లో బలంగా ఉందన్నారు. మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని' బాబు ఘూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన తిరుపతి రూరల్ మండలం, గాంధీపురం పంచాయితీలో పర్యటించారు. ఈ సందర్భంగా మండల నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. పులివర్తి నాని ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మినీ మేనిఫెస్టో లోని అంశాలపై అవగాహన కల్పించారు. రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న అరాచక పాలన గురించి ప్రజలకు తెలియజేశారు. వైసీపీ ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకతను తీవ్ర స్థాయిలో నెలకొందని పులివర్తి నాని అన్నారు. నా కుటుంబం.. నా ప్రజలు అంటూ కబుర్లు చెప్పే ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కనుమరుగయ్యారని ఆరోపించారు. పదవుల పాకులాటలో నియోజకవర్గాన్ని, సమస్యలను గాలికి వదలేశారని మండిపడ్డారు. ప్రతి గడప తిరుగుతుంటే ప్రజల్లో వైసీపీ ప్రభుత్వం ఉండే వ్యతిరేకత అర్థం అవుతుందన్నారు. ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుకు ఓటు వేస్తామని హామీ ఇస్తున్నారని ఈసారి భారీ మెజార్టీ సాధించబోతున్నామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సారి మెజారిటీ చరిత్రలో నిలిచిపోతుందని స్పష్టం చేశారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఇబ్బడిముబ్బడిగా దొంగ, బోగస్ ఓట్లు నమోదవుతున్నాయని గత 7, 8 నెలలుగా పోరాటం చేస్తున్న సంబంధిత అధికారులు స్పందించకపోవడంతో బాధాకరం. దొంగ ఓట్లు గుర్తించి, ఆధారాలు సమర్పించినా చర్యలు తీసుకోకపోవడం శోచనీయం. తిరుపతి ఉప ఎన్నికల్లో అధికార పార్టీ గెలుపుకు సహకరించిన అధికారులు ఒక్కొక్కరుగా సస్పెండ్ అవుతున్నారు. ప్రస్తుతం నమోదవుతున్న దొంగ ఓట్లు పై తహశీల్దార్లు, ఆర్డీవో , కలెక్టర్, ఎన్నికల ప్రత్యేక అధికారికి ఎన్ని ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదు. ఇకనైనా స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. కష్టపడి చదివి గౌరవప్రదమైన ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన అధికారులు ఇలా అవినీతి రాజకీయ నాయకుల చేతుల్లో పడి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. ఆంధ్రా ఊటీగా పేరుగాంచిన హార్సిలీ హిల్స్ లో యాత్ర–2 దర్శక బినిర్మాత మహీ వి.రాఘవకు రూ.20 కోట్లు విలువైన రెండు ఎకరాలు ప్రభుత్వ భూమి కట్టబెట్టేందుకు జగన్ సర్కారు ప్రయత్నిస్తుందని పులివర్తి నాని అన్నారు. ప్రభుత్వ భూమిని ధారాదత్తం చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఈ ప్రతిపాదనను జగన్ రెడ్డి ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలతో కలిసి ఉద్యమాన్ని చేపడుతానని అన్నారు.